# నవ వసంతం

## ఆలయాలు శోభితం

రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త






కద్మూరు హనుమాన్ మందిరంలో..


కొడంగల్ ఆలయంలో పంచాంగ శ్రవణం చేస్తున్న పండితులు

### పల్లెలు..పట్టణాలలో ఘనంగా ఉగాది వేడుకలు

### ఉదయం నుంచే ప్రత్యేక పూజలు

### పంచాంగ శ్రవణాలతో అలరించిన పండితులు

**వార్త నెట్‌వర్క్, మార్చి 19, ప్రభాతవార్త :** పల్లెలు, పట్టణాలు గురువారం ఉగాది శోభను సంతరిం చుకున్నాయి. ఉదయం నుంచే భక్తులు ఆలయాలకు బారులు తీరారు. ఆయా దేవాలయాలలో ప్రత్యేక పూ జలు నిర్వహించారు. డివిజన్ పరిధిలోని పోచారం శ్రీ స్ఫటిక లింగేశ్వరాలయం, ఇస్మాయిల్ ఖాన్‌గూడలోని శ్రీ సీతారామాంజనేయస్వామి ఆలయం, అన్నో జిగూడలోని శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయ ప్రాంగణంలో, శ్రీ గాయత్రీ దేవీ ఆలయంలో, శ్రీ జగదంబ మాత శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ ఆలయంలో, కొర్రెముల, ప్రతాప సింగారం తదితర గ్రామాల్లోని ఆలయాల్లో పంచాంగ శ్రవణ కార్యక్ర మాన్ని ఆసక్తిగా భక్తులు తిలకించారు. ఇస్మా యిల్ ఖాన్‌గూడలోని ఆలయంలో జిల్లా బీజేపీ ఉపా ధ్యక్షుడు గొంగళ్ల బాలేశ్ కురుమ, అన్నోజిగూడలోని శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయ ప్రాంగణంలో మాజీ మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ సింగిరెడ్డి సాయిరెడ్డి, మాజీ సర్పంచ్ చిన్న నర్సింహులు గౌడ్, స్థానిక నాయకులు బోయపల్లి


మాడ్గులలో పంచాంగ పఠన దృశ్యం

రాజేశ్వర్‌రెడ్డి, కేఎం. రెడ్డి, జితేందర్ నాయక్, బి. వెంకటేశ్ శ్రీ సంత్‌సేవాలాల్ ఆలయంలో బీజేపీ జాతీయ నాయకుడు నానావత్ బిక్కునాథ్ నాయక్, బీఆర్ఎస్ డివిజన్ ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి శేఖర్ ముదిరాజ్ తదితరులు ఉగాది వేడుకల్లో పాల్గొన్నారు. కొడంగల్ శ్రీమహాలక్ష్మి వెంకటేశ్వరస్వామి ఆలయంలో పంచాంగ శ్రవణం నిర్వహించారు. మండల పరిధిలోని అన్నారం, హస్నాబాద్, రుద్రారం, పెదనందిగామ, అంగడిరైచూర్, పర్సా పూర్, అప్పాయిపల్లి, రావులపల్లి తదితర గ్రామాల్లోని ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కీసర మండలం చీర్యాల లక్ష్మీనృసింహ్మ స్వామి ఆలయంలోని ఉగాది వేడుకలలో ఆలయ చైర్మన్ మల్లారపు లక్ష్మీనారాయణ పాల్గొని స్వామి వారికి పచ్చడి కుండను సమర్పించారు. అనంతరం భక్తులకు ఉగాది పచ్చడి ప్రసాదాన్ని


చీర్యాలలో లక్ష్మీనరసింహ స్వామికి ఉగాది పచ్చడి కుండను సమర్పించడానికి వెళుతున్న ఆలయ చైర్మన్ మల్లారపు లక్ష్మీనారాయణ

వితరణ చేశారు. మాడ్గుల మండలంలోని గ్రామాలు, పట్టణాల్లో ఉగాది పండుగను భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచే ప్రజలు నూతన వస్త్రాలను ధరించి ఆలయాలకు తరలి వెళ్లారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూడూరు మండలంలోని దేవాలయాలు కిటకిటలాడాయి. మేడ్చల్, గుండ్ల పోచంపల్లి, గౌడవెల్లి, డబిల్‌పూర్, ఎల్లంపేట, నూతన్‌కల్, రావల్ కోల్, రాజబొల్లారం, రాజబొల్లారం తండా, పూడూర్ తదితర గ్రామాలలోని ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి పండితులు పంచాంగ శ్రవణం నిర్వహించారు. కోట్‌పల్లితో పాటు మోత్కుపల్లి, రాంపూర్, బార్వాద్, జిన్నారం, ఎన్నారం, ఎన్కెపల్లి, ఇందోల్, ఒగ్లాపూర్, తదితర గ్రామాలల్లో గురువారం సాయంత్రం హనుమాన్ మందిరం వద్ద ఉగాది వేడుకలు ఘనంగా జరిగాయి.

గురువారం మోహిని అవతారంలో భక్తులకు దర్శన మిచ్చిన శ్రీవారు



## మోహిని అవతారంలో..

### శ్రీవారి దర్శనం- కనుల పండువగా కొడంగల్‌లో బ్రహ్మోత్సవాలు

**కొడంగల్, మార్చి 19 ప్రభాతవార్త:** శ్రీవారి బ్రహ్మోత్స వాల్లో భాగంగా గురువారం ఉదయం నిర్వహించిన కార్యక్రమాలతో భక్తులు సమ్మోహితలయ్యారు. బ్రహ్మోత్సవం.. ఇది బ్రహ్మాండ నాయకుడి బ్రహ్మోత్సవం కనులార వీక్షించే..అంటూ కొడంగల్ శ్రీమహాలక్ష్మి వేంకటేశ్వరస్వామి ఆలయానికి పెద్ద ఎత్తున స్థానికులు పోటెత్తారు. భక్తుల గోవింద నామస్మరణతో ఆలయ పరిసరాలు మార్మోగాయి. శ్రీనివాసుడు పరమ శివుడిని సైతం మాయకు గురి చేసిన మోహిని అవతారంలో శ్రీవెంకటేశ్వరస్వామి భక్తులకు దర్శనమిచ్చారు. స్వామివారి కైంకర్యాలు పూర్తియిన అనంతరం వాహనసేవ అంగరంగ వైభవంగా కొనసాగింది. మలయప్పస్వామి, శ్రీకృష్ణ స్వాములు, అర్చక స్వాములు టీటీడీ అర్చకులు బాలాజీ విశేష సమర్పణలు చేశారు. స్వామివారు ఊరేగే వాహనాన్ని ముస్తాబు చేసి స్వామివారిని జగన్మోహిని రూపంలో తీర్చిదిద్దారు. మెడలో పుష్పమాలలు ధరించి శ్రీగంట చూపులతో మహిళలు సైతం కళ్ళార్పకుండా చూసేంత అందంగా స్వామి విశ్వమోహిని అవతారంలో పల్లకిలో ఆసీనులై భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. దేవస్థానం నుంచి స్వామివారిని బాలాజీనగర్ మాడ వీధుల మీదుగా ఊరేగింపుతో మోహిని అవతార వాహన సేవ ప్రారంభమైంది. అనంతరం స్వామివారు కల్పవృక్ష వాహనంలో ఊరేగుతుండగా భక్తులు స్వామివారిని దర్శించుకొని మహామంగళహారతులతో మొక్కలు చెల్లించుకున్నారు. సాయంత్రం వేళలో వేంకటేశ్వర ఆలయంలో పంచాంగ శ్రవణం జరిగింది. అనంతరం రాత్రి వేళలో స్వామివారిని సర్వభూపాల వాహనంపై దేవాలయం నుంచి జాతర స్థలం వరకు ఊరేగించారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు, పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

## పెద్ద చెరువులో కెమికిల్ ?

### - నిజాం కాలం నాటి జలాశయానికి గ్రహణం

### - అధిక లాభాల కోసం చేపల మేతలో రసాయనాలు కలిపేందుకు రంగం సిద్ధం

### - గట్టుపై నిల్వ ఉన్న టన్నుల కొద్దీ రసాయనాల మిశ్రమం

### - ఎపి నుండి రహస్యంగా దిగుమతి ?

**ఇబ్రహీంపట్నం, మార్చి 19, ప్రభాతవార్త :** ఎంతో చారిత్రక ప్రాధాన్యతను సంతరించుకున్న ఇబ్రహీంపట్నం పెద్ద చెరువు నేడు స్వార్థపరుల చేతిలో చిక్కి శవాల దిబ్బగా మారే ప్రమాదం పొంచి ఉంది. సుమారు 1,300 ఎకరాలకు పైగా విస్తీర్ణంలో ఉండి, వేలాది ఎకరాలకు సాగునీరు, వందలాది మూగజీవాలకు దాహార్తిని తీర్చే ఈ జలాశయం ఇప్పుడు రసాయన వ్యర్థాల ప్రయోగశాలగా మారుతోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కేవలం చేపల బరువును అడ్డదారిలో పెంచి, అతి తక్కువ కాలంలోనే లక్షలు గడించాలన్న కొందరు మత్స్య సంఘం నేతల దురాశకు ఈ జలాశయం బలైపోతోందని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

**నాడు చరిత్ర ఘనం.. నేడు విషతుల్యం?**

ఇబ్రహీం కుతుబ్ షా నిర్మించిన ఈ చెరువు ఎందరో రాజుల కాలం నుండి ఈ ప్రాంతానికి గుండెకాయలా నిలిచింది. పచ్చని పంటలకు ప్రాణాధారమైన ఈ నీటిలో ఇప్పుడు విషం కలిపేందుకు కుట్ర జరుగుతోందని పలువురు ఆరోపిస్తున్నారు. సహజసిద్ధమైన మేతకు


చేపల బరువు పెరగటానికి తయారు చేస్తున్న మిశ్రమం

బదులు చేపలు విపరీతంగా పెరగడానికి ప్రాణాంతక రసాయనాలను నీటిలో కలిపేందుకు అన్ని ఏర్పాట్లు సిద్ధం చేశారని చెబుతున్నారు. ఇప్పటికే ఆంధ్రప్రదేశ్‌లోని విజయవాడ ప్రాంతం నుండి రహస్యంగా కెమికల్స్ తెచ్చారని, అవి ఎవరి కంట పడకుండా ఉంచారని ఇబ్రహీంపట్నం ఆరోపిస్తున్నారు. ఈ రసాయనాలు చేపల శరీరాన్ని కృత్రిమంగా ఉబ్బేలా చేస్తాయి తప్ప వాటి ఆరోగ్యానికి ఏమాత్రం క్షేమకరం కాదని పేర్కొంటున్నారు.

**అనుమతులు ఎవరిచ్చారు?**

ప్రభుత్వానికి చెందిన ఈ జలాశయంలో ఇలాంటి అక్రమ తతంగం బహిరంగంగా సాగుతున్నా.. ఇరిగేషన్, మత్స్య శాఖ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరి స్తున్నారన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి. అసలు ప్రభుత్వ చెరువులో ఇలాంటి రసాయనాలు కలపడానికి అనుమతులు ఎవరు ఇచ్చారని ప్రజలు నిలదీస్తున్నారు. అధికారుల కళ్ళ ముందే టన్నుల కొద్దీ పశువుల పేడ, యూరియా, మానవాళికి హానికరమైన ఇతర కెమికల్స్ వచ్చి చేరుతున్నా.. కనీసం తనిఖీలు చేయకపోవడం వెనుక భారీ స్థాయిలో అవినీతి జరిగిందనే విమర్శలు వినిపిస్తున్నాయి.

**ముంచుకొస్తున్న ముప్పు**

చెరువులో రసాయనాల వినియోగంతో చేపల బరువు పెరిగి మత్స్యకారులకు వాటి ద్వారా అధిక లాభాలు గడించవచ్చు. కానీ... ఆ నీటిని తాగే పశువులకు, ఇతర ప్రాణులకు, ఆ నీటితో పండే పంటలకు మారీ ముప్పు వాటిల్లుతుందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ రసాయనాలను భూగర్భ జలాలను కలుషితం చేయడం ద్వారా చుట్టుపక్కల గ్రామాల్లోని బోరు బావుల నీరు కూడా విషతుల్యం అవుతాయని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కొందరి స్వార్థం కోసం జరుగుతున్న ఈ విష ప్రయోగం పర్యావరణంపై గొడ్డలి పెట్టుగా మారుతుందని పేర్కొంటున్నారు.

**కెమికల్స్ కలిపితే సహించం**

**జిల్లా మత్స్యశాఖ అధికారి పూర్ణిమ**

ఇబ్రహీంపట్నం పెద్ద చెరువులోని చేపల్లో ఇటీవల శంకుపూత, ఎర్రమచ్చ వంటి వ్యాధులను గుర్తించాం. చేప పిల్లలు ఇటువంటి వ్యాధుల బారిన పడి చని పోకుండా ఉండాలంటే నీటిలోని పోషక విలువల పారామీటర్లను పెంచాల్సి ఉంటుంది. అందులో భాగం గానే పశువుల పేడ, యూరియా, పల్లి చెక్క, బెల్లం, ఈస్ట్ కలిపి మేతగా అందిస్తున్నాం. ఇది మత్స్య శాఖలో పూర్తిగా శాస్త్రీయంగా, ఎకోఫ్రెండ్లీ పద్ధతిలో చేపట్టే సాధా రణ ప్రక్రియే. దీనికి భిన్నంగా కెమికల్స్‌ను కలిపితే చర్యలు తీసుకుంటాం.

**చట్టపరమైన చర్యలు తప్పవు**

**- ఇరిగేషన్ ఎఈ స్టాలిన్**

అనుమతులు లేకుండా చెరువు నీటిని కలుషితం చేయడానికి వీలులేదు.

స్థానికుల ఆరోపణపై విచారణ చేపట్టి.. కలుషితం చేయ డానికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం. చెరువును పరిశీలించి పోలీసులకు, మత్స్యశాఖ అధికారులకు ఫిర్యాదు చేస్తాం.


వాగుల నుంచి ఇసుకను తవ్వి అడవిలో డంప్ చేసిన దృశ్యం

## వీరి నిర్లక్ష్యం... వారికి వరం

**ధారూర్, మార్చి 19, ప్రభాతవార్త:** అటవీ సంపదను కాపాడాల్సిన అధికారుల నిరక్ష ్యం అక్రమార్కులకు వరంగా మారింది. ధారూర్ మండల పరిధిలోని అల్లాపూర్, రుద్రారం, నాగసమందర్ అటవీ ప్రాంతాల్లో ఇసుక మాఫియా పంజా విసురుతోంది. అడవిలో నుంచి రహస్యంగా దారి ఏర్పాటు చేసుకుని, ప్రభుత్వ సంపదను యథేచ్ఛగా తరలిస్తున్నా పట్టించుకునే నాథుడే కరువయ్యారు. అడవిలోకి ఎవరూ ప్రవేశించకుండా ప్రభుత్వం లక్షల రూపాయలు ఖర్చు చేసి ట్రెంచ్ (కందకాలు) తవ్వించినా, కేటుగాళ్ల తెలివితేటల ముందు అవి నిరుపయోగంగా మారుతున్నాయి. రాత్రి సమయంలో

### వాగులను గుల్ల చేస్తున్న అక్రమార్కులు

### అటవీ మార్గంలో యథేచ్ఛగా ఇసుక రవాణా

### అడవిలో ప్రవేశం లేకుండా లక్షలు ఖర్చు చేసి కందకాలను తవ్వించిన ప్రభుత్వం

### రాత్రివేళ వాటిని మట్టితో పూడ్చివేసి మరీ వాహనాల ఎంట్రీ

### అటవీ ప్రాంతాలనే డంపింగ్ యార్డులుగా మార్చిన మాఫియా

### ప్రేక్షకపాత్ర వహిస్తున్న అధికారుల తీరుపై స్థానికుల ఆగ్రహం

ట్రెంచ్‌లను మట్టితో పూడ్చేసి ఇసుక వాహనాలను అడవిలోకి పంపిస్తున్నారు. తెల్లవారేసరికి ఇసుక తరలింపు పూర్తి చేసి, ఎవరికీ అనుమానం రాకుండా మళ్లీ ఆ మట్టిని తీసేసి ట్రెంచును యథావిధిగా మారుస్తున్నారు.

ఈ వింత దందా పట్ల స్థానికులు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. వాగుల నుండి అక్రమంగా తోడిన ఇసుకను నేరుగా తరలిస్తే దొరికిపోతామనే భయంతో, అక్రమార్కులు ఏకంగా అటవీ ప్రాంతాలనే డంపింగ్ యార్డులుగా మార్చుకున్నారు. ఇక్కడ భారీగా ఇసుకను నిల్వ చేసి, సమయం చూసి ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారు. రుద్రారం, అల్లాపూర్, గట్టేపల్లి, తిమ్మనగర్ గ్రామాలకు చెందిన కొంతమంది వ్యక్తులు ఈ తంతంగానికి పాల్పడుతున్నట్లు విశ్వసనీయ సమాచారం ఉన్నప్పటికీ, అధికారులు ప్రేక్షక పాత్ర వహిస్తుండటంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయని స్థానికులు అంటున్నారు. అసలు క్షేత్రస్థాయిలో తనిఖీలే చేయడం లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రత్యేక దృష్టి సారించి, అక్రమార్కులపై కఠిన చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వ సంపదను కాపాడాలని డిమాండ్ చేస్తున్నారు.

### ఉపేక్షించేది లేదు

**ఇంచార్జి రేంజ్ అధికారి శ్యామ్**

అటవీ ప్రాంతాల్లో ఇసుక అక్రమ రవాణాను అరికట్టేందుకు రాత్రి సమయాల్లో ప్రత్యేక గస్తీ నిర్వహిస్తున్నాం. అక్రమార్కులకు సహకరించిన వారెవరైనా సహించేది లేదు. అక్రమాలకు పాల్పడిన వారి సమాచారం అందించాలి. పక్కా ఆధారాలు ఉంటే ఉన్నతాధికారులకు నివేదిక పంపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటాం.

## 90 శాతం సబ్సిడీతో

### ఎస్‌సి యువతకు ఉపాధి కల్పన లక్ష్యంగా ఎలక్ట్రిక్ ద్విచక్రవాహనాలు

### 24లోపు దరఖాస్తులు సమర్పించాలి

### అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మార్చి 19, ప్రభాతవార్త :** మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా ఎస్సీ యాక్షన్ ప్లాన్ 2025-26 కింద వివిధ పథకాలు అమలు చేయటానికి ప్రత్యేక బ్యాంకర్ల (డిసిసి)సమావేశం నిర్వహించారు. మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ ఆధ్వర్యంలో జరిగింది. జిల్లా షెడ్యూల్డ్ కులాల సేవా సహకార అభివృద్ధి సంఘం లిమిటెడ్ మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా ఆధ్వర్యంలో ఎస్సీ యాక్షన్ ప్లాన్ అమలుకు శ్రీకారం చుట్టినట్లు మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ పేర్కొన్నారు. ఈ యాక్షన్ ప్లాన్ కింద ఎస్సీ నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పన లక్ష్యంగా యూనిట్ల స్థాపన చేపట్టటానికి కార్యచరణను బ్యాంకర్ల సమావేశంలో చర్చించినట్లు తెలిపారు. లక్ష రూపాయల విలువ గల ఎలక్ట్రిక్ ద్విచక్రవాహన యూనిట్లు 90శాతం సబ్సిడీతో అందించనున్నట్లు తెలిపారు. ప్రస్తుతం గిగ్‌వర్కర్లుగా ఆన్‌లైన్ ప్లాట్ ఫామ్ అయిన జొమాటో, స్విగ్గి, ర్యాపిడో మొదలైన వాటిలో పనిచేస్తున్న వారికి ఈ ఎంపికలో ప్రాధాన్యత ఉంటుందన్నారు. రూ.3లక్షల విలువ గల గూడ్స్, ప్యాసింజర్స్ త్రీవీలర్ యూనిట్లు 70శాతం సబ్సిడీపై మంజూరు చేస్తామన్నారు. ఈ వాహనాల ద్వారా వారు స్థిరమైన ఆదాయం పొందే అవకాశం ఉందని అన్నారు. అదే విధంగా రూ.3లక్షల నుంచి రూ.7లక్షలు విలువ గల సోలార్ యూనివర్సల్ పంప్ కంట్రోల్ యూనిట్లు 60శాతం సబ్సిడీపై మంజూరు చేయటం జరుగుతుందన్నారు. ఎస్సీ నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కల్పించటమే లక్ష్యంగా ఏర్పాటు జరిగిందన్నారు. షెడ్యూల్డ్ కులాల రైతులు సోలార్ యూనివర్సల్ పంప్ కంట్రోల్ యూనిట్లను సద్వినియోగం చేసుకోవాలన్నారు. మేడ్చల్-మల్కాజ్‌గిరి



జిల్లాకు ఈ పథకం కింద 215ఎలక్ట్రిక్ ద్విచక్రవాహనాలు, 106త్రిచక్ర వాహనాల యూనిట్లు, 22సోలార్ యూనివర్సల్ పంప్ కంట్రోల్ యూనిట్లు కేటాయించబడినట్లు ఆయన తెలిపారు. ఈ యూనిట్లను త్వరితగతిన గ్రౌండింగ్ చేయాలని బ్యాంకర్లు చురుకుగా వ్యవరించాలని అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ ఆదేశించారు. ఈ నెల 24వ తేదీలోపు అర్హులైన వారు ధరఖాస్తులు సమర్పించాలని, వాటిని బ్యాంకర్లు పరిశీలించి రుణాల మంజూరు ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. పూర్తి స్థాయిలో సమర్ధవంతంగ అమలు చేసి ఎస్సీ నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించటానికి బ్యాంకర్లు ప్రత్యేక దృష్టిని సారించాలన్నారు. ఈ ఎస్సీ యాక్షన్ ప్లాన్‌కు ఎస్సీ కార్పోరేషన్ ఇడి కె.బాబుమోజెస్, లీడ్ బ్యాంకు జిల్లా మేనేజర్ సి.శివప్రసాద్, ఎస్‌బిఐ, యుబిఐ, కెనరా, పిఎన్‌బి, టిజివిబి, బ్యాంకులకు సంబంధించి జిల్లా కంట్రోలర్లు, కోఆర్డినేటర్లు బ్యాంకర్ల సమావేశంలో పాల్గొనటం జరిగింది.



## కొడంగల్ ప్రభుత్వ వైద్య కళాశాలలో 80 పోస్టుల భర్తీ

### దరఖాస్తుల స్వీకరణకు 25 వరకూ గడువు

### కలెక్టర్ దీపక్ తివారి వెల్లడి

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :** కోడంగల్ లోని తెలంగాణ ప్రభుత్వ వైద్య కళాశాలలో వివిధ విభాగాలలో కాంట్రాక్టు పద్ధతిలో అధ్యాపకుల నియామకం కొరకు దరఖాస్తులు స్వీకరిస్తున్న జిల్లా కలెక్టర్ దీపక్ తివారి గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

వైద్య కళాశాలలో వివిధ విభాగాలలో పూర్తిగా కాంట్రాక్టు పద్ధతిలో పని చేసేందుకు ప్రొఫెసర్లు 3, అసోసియేట్ ప్రొఫెసర్లు 16, అసిస్టెంట్ ప్రొఫెసర్లు 25, సీని యర్ రెసిడెంట్లు 23, ట్యూటర్లు 13 పోస్టుల కొరకు ఆసక్తిగల అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు ధరఖాస్తులను అన్ని ఒరిజినల్ సర్టిఫికెట్లు, డాక్యుమెంట్లు, ఒక సెట్ జిరాక్స్ కాపీ, రెండు పాస్‌పోర్ట్ ఫోటోగ్రాఫ్‌లతో పాటు సమర్పించాలని తెలిపారు. ప్రొఫెసర్లకు నెలవారీ ఏకీకృత జీతాలు రూ. 1,90 లక్షలు, అసోసియేట్ ప్రొఫెసర్లకు రూ.1,50 లక్షలు, అసిస్టెంట్ ప్రొఫెసర్లకు రూ.1,25 లక్షలు, సీనియర్ రెసిడెంట్లకు రూ.1,06,461., ట్యూటర్లకు రూ.57,700 వేతనాలు ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. పోస్టులకు సంబంధించిన స్పెషాలిటీ, డిపార్ట్‌మెంట్ వారీ ఖాళీల జాబితా కళాశాల వెబ్‌సైట్‌లో ప్రదర్శించబడిందని తెలిపారు.

వెబ్‌సైట్ నుండి సంబంధిత దరఖాస్తు ఫారమ్‌ను డౌన్‌లోడ్ చేసుకొని, దానిని పూరించి, ప్రిన్సిపాల్ కార్యాలయంలో స్వయంగా సమర్పించాలని సూచించారు. ఈమెయిల్, పోస్ట్ ద్వారా వచ్చే దరఖాస్తులు స్వీకరించబడవని స్పష్టం చేశారు. దరఖాస్తులను కోడంగల్ ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ కార్యాలయంలో సమర్పించాలని తెలిపారు. కోడంగల్ ప్రభుత్వ మాతా శిశు సంరక్షణ ఆసుపత్రి పక్కన, కోకట్, హైదరాబాద్ రోడ్డు, తాండూరు, వికారాబాద్ (జిల్లా)లో 23వ తేదీ నుండి 25వ తేదీ వరకు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు స్వీకరించబడతాయని, మరిన్ని వివరాల కోసం వెబ్‌సైట్ ను సందర్శించాలని తెలిపారు.

## ఆర్టీసీ బస్సు ఢీకొని..స్కూటరిస్టు మృతి

**హైదరాబాద్, మార్చి 19 ప్రభాతవార్త :**

అతివేగం ఒక నిండు ప్రాణాన్ని బలిగొంది. వేగంగా వచ్చిన బస్సు వెనుకనుంచి స్కూటర్‌ను ఢీకొట్టడంతో స్కూటరిస్టు అక్కడికక్కడే మృతి చెందాడు. నగరంలోని మోహదీపట్నంలో గురువారం సాయంత్రం ఈ ఘటన జరిగింది. వివరాల్లోకి వెళితే..మెహదీపట్నం డిపోకు చెందిన మెట్రో ఎక్స్‌ప్రెస్ బస్సు అతివేగంగా వచ్చి స్కూటర్‌ను ఢీకొట్టింది. బస్సు ముందు వెళ్తున్న స్కూటర్‌ను వెనుకనుంచి బలంగా ఢీకొట్టడంతో స్కూటర్‌పై వెళ్తున్న వ్యక్తి కిందపడిపోయాడు. అతని తలపై నుంచి బస్సు టైర్లు వెళ్లడంతో స్పాట్‌లోనే చనిపోయారు. మొయినాబాద్ తాజ్ హోటల్ సమీపంలో బీజాపూర్ రహదారిపై ఈ ప్రమాదం జరిగింది.

## ' వధశాల్ల నుంచి తప్పించి గోశాలకు..

### రెండు వాహనాలలో గోవులను తరలింపునకు ప్రయత్నం

### అడ్డుకున్న విశ్వహిందూ పరిషత్ నేతలు

**కీసర, మార్చి19, ప్రభాతవార్త :** ఆవుల అక్రమ రవాణాను విశ్వహిందూ పరిషత్ నాయకులు అడ్డుకున్నారు. ఈ సంఘటన గురువారం కీసరలో చోటుచేసుకుంది. రెండు డిసిఎం వాహనాలలో ఆవులను తరలిస్తుండగా కీసరగుట్ట కమాన్ వద్ద వాహనాలను ఆపాలని ప్రయత్నించినప్పటికి దూకుడుగా వెళ్లిపోయాయి. ఆ తర్వాత కీసర రాఘవేంద్రహోటల్ వద్ద



అడ్డగించి అదుపులోకి తీసుకున్నారు. పోలీసులు వాహనాలను కీసర పోలీస్‌స్టేషన్‌కి తరలించారు. ఆవులను సమీపంలోని హైజా గోశాల లేదా జియాగూడ గోశాలకు చేరుస్తామని పోలీసులు తెలిపారు. ఈ ఘటనతో కీసరలో భారీగా ట్రాఫిక్ జాం అయింది.



ఎమ్మెల్యే శ్రీగణేష్‌కు ఉగాది శుభాకాంక్షలు తెలుపుతున్న నేతలు

## ఎమ్మెల్యేకు ఉగాది శుభాకాంక్షలు తెలిపిన నేతలు

**అడ్డగుట్ట, మార్చి 19 ప్రభాతవార్త:** తెలుగు సంవత్సరాది ఉగాది సందర్భంగా గురువారం పలువురు తుకారాంగేట్‌లోని ఎమ్మెల్యే శ్రీగణేష్ నివాసానికి మర్యాదపూర్వకంగా వచ్చి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. తనను కలిసిన అందరికీ ఎమ్మెల్యే ధన్యవాదాలు తెలిపి ప్రతి ఒక్కరూ ఈ నూతన సంవత్సరంలో ఆనందం, ఆరోగ్యంతోపాటు సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించి అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్ శ్రీగణేష్ దేవాలయం చైర్మన్ పి.ప్రభాకర్‌యాదవ్, ధర్మకర్తలు వి.నరేష్, మల్లేష్, వేణుగోపాల్ చారి, సీనియర్ కాంగ్రెస్ నేత నవీన్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు సుఖ సంతోషాలతో జీవించాలి : ఎమ్మెల్యే



ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను కలిసిన పలువురు నాయకులు

**సంజీవరెడ్డి నగర్, మార్చి 19, ప్రభాతవార్త:** శ్రీపరాభవ నామ సంవత్సరంలో ప్రజలు సుఖ సంతోషాలతో జీవించాలని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ ఆకాంక్షి ంచారు. గురువారం ఉగాది పర్వదినం సందర్భంగా పలువురు నాయకులు, అభిమానులు వెస్ట్ మారేడ్‌పల్లిలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. నియోజకవర్గ పరిధిలోని వివిధ డివిజన్‌లకు చెందిన నాయకులు పుష్పగుచ్చాలు అందజేసి, శాలువాలతో ఎమ్మెల్యేను సత్కరించి ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. తనను కలిసిన వారికి ఎమ్మెల్యే ఉగాది శుభాకాంక్షలు చెప్పారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో అమీర్‌పేట మాజీ కార్పొరేటర్ నామన శేషుకుమారి, బేగంపేట, అమీర్‌పేట డివిజన్‌ల పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్‌గౌడ్, హన్మంత రావు, నాయకులు శ్రీహరి, నాగులు, అశోక్‌యాదవ్, నామన సంతోష్ కుమార్, ప్రవీణ్‌రెడ్డి, శేఖర్, పీయూష్‌గుప్తా, తదితరులు ఉన్నారు.

### తాగునీటి పంపిణీ కేంద్రాన్ని ప్రారంభించిన తలసాని...

**సంజీవరెడ్డినగర్, మార్చి 19, ప్రభాతవార్త:** ఆకలితో ఉన్నవారికి ఉచితంగా భోజనం అందించడం ఒక గొప్ప కార్యక్రమం అని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. గురువారం సనత్ నగర్‌లోని మోడల్ కాలనీ కమాన్ వద్ద మానవ సేవ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మిత ఆహారం పంపిణీ, తాగునీటి పంపిణీ కేంద్రాన్ని ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు పేదలకు ఎమ్మెల్యే భోజనం, పండ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సనత్‌నగర్ డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షుడు కొలన్ బాల్ రెడ్డి, ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ బుచ్చిబాబు, సభ్యులు మాచారావు, సాయి, చావా శ్రీనివాస్‌రావు, శశికాంత్, రవిబాబు, నాయకులు ప్రవీణ్‌రెడ్డి, కరుణాకర్‌రెడ్డి, పీయూష్ గుప్తా, ఖలీల్, బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఉగాది వేడుకలు



ప్రజలకు ఉగాది పచ్చడి పంపిణీ చేసిన డా. కోట నీలిమ

**సంజీవరెడ్డినగర్, మార్చి 19, ప్రభాతవార్త:** శ్రీపరభావ నామ సంవత్సర ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని గురువారం అమీర్‌పేట్‌లోని ఏపీప సినిమాస్‌వద్ద, పరిసర ప్రాంతాల్లో డా. కోట నీలిమ మార్గనిర్దేశంలో ఘనంగా ఉగాది వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని కాంగ్రెస్ నాయకుడు రవికిరణ్ దేవులపల్లి, శ్రీకాంత్‌యాదవ్, ప్రమోద్, రవికాంత్ ఇతర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలకు ఉగాది పచ్చడి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ప్రజల నుంచి మంచి స్పందన లభించింది. ఇటువంటి సాంప్రదాయ కార్యక్రమం ఇటీవల కాలంలో జరగలేదని ప్రజలు అభినందనలు తెలిపారు. డా. కోట నీలిమ పాల్గొని, ప్రజలకు ఉగాది పచ్చడి పంపిణీచేసి మాట్లాడారు.

## ప్రజలకు శుభాలు చేకూరాలి : కోట నీలిమ

**బేగంపేట, మార్చి 19, ప్రభాతవార్త :** పండుగలు ఆచార వ్యవహారాలు, సంస్కృతి, సంప్రదాయాలను సజీవంగా నిలుపుతాయని కాంగ్రెస్ పార్టీ సనత్‌నగర్ నియోజక వర్గం ఇంచార్జి కోట నీలిమ అన్నారు. సనత్‌నగర్ నియోజకవర్గం పరిధిలోని రాంగోపాల్‌పేట డివిజన్ శ్రీఉజ్జయినీ మహాకాళీ ఆలయం, హనుమాన్ దేవాలయాలవద్ద కాంగ్రెస్ పార్టీ నాయకులు త్రికాల మనోజ్‌కుమార్ ఆధ్వర్యంలో శ్రీపరాభవ నామ ఉగాది పండుగను పురస్కరించుకొని ఆయా ఆలయాల వద్ద భక్తులకు ఉగాది పచ్చడిని పంపిణీ చేసారు. కార్యక్రమానికి హాజరైన కోట నీలిమ మాట్లాడుతూ ఈ ఉగాది రైతులకు, ప్రజలకు అన్ని రంగాల్లో శుభాలను చేకూర్చాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో మహంకాళీ సీఐ రవికిరణ్, త్రికాల మనోజ్‌కుమార్, వినయ్, రాజ్ కుమార్, అఖిల్,ప్రసాద్, హేమంత్‌సింగ్‌ఠాకూర్, సురేష్, డాక్టర్ శివలాల్, కొండలు,నారాయణ, పాండు, రఘుయాదవ్, జగదీష్, మహేష్ పాల్గొన్నారు.

## సుందరయ్య పార్కులో వైభవంగా ఉగాది వేడుకలు

**చిక్కడపల్లి, మార్చి 19(ప్రభాతవార్త):** పరాభవ నామ సంవత్సర ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని గురువారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య పార్కులో వాకర్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ సెంట్రల్ అధ్యక్షుడు ఎస్. మనోహర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఉగాదివేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన పంచాంగ శ్రవణం, ప్రత్యేకపూజలో వాకర్స్ పాల్గొన్నారు. అనంతరం భక్తులకు ఉగాది పచ్చడి, ప్రసాద వితరణ చేశారు. ముఖ్య అతిథులుగా వాకర్స్ ఇంటర్నేషనల్ మాజీ అధ్యక్షుడు నాగభూషణం, ఏపీపీ మురళీకృష్ణ, మాజీ ఏపీపీలు దామోదర్‌రెడ్డి, సంపత్‌రెడ్డి, శైలజ మోహన్, వైస్ ప్రెసిడెంట్ కళ్యాణ్‌నాయక్, డైరెక్టర్ కిషన్‌రావు, సెక్రటరీ దశరథ్, మాజీ అధ్యక్షులు పి.వి.నిరంజన్‌రెడ్డి, ఎస్.రమేష్‌రెడ్డి, వివేక్, అంబటి శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## 23న గరికపాటి ప్రవచనం, గ్రంథావిష్కరణ

**చిక్కడపల్లి, మార్చి 19 (ప్రభాతవార్త) :** ప్రముఖ ఆధ్యాత్మిక రచయిత డాక్టర్ మద్దాళి సుబ్బారావు శతజయంతి సందర్భంగా పద్మశ్రీ పురస్కార గ్రహీత, సహస్రావధాని డాక్టర్ గరికపాటి నరసింహారావుచే ఆధ్యాత్మిక ప్రసంగం 23న ఉంటుందని కిన్నెర ఆర్ట్ థియేటర్స్, కిన్నెర కల్చరల్ అండ్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ వివరించారు. చిక్కడపల్లి శ్రీత్యాగరాయ గానసభలో ఆ రోజు సాయంత్రం జరిగే కార్యక్రమంలో నరసింహారావు రమణమహర్షి అంశంపై ప్రత్యేక ప్రవచనం చేయనున్నారు. అనంతరం మద్దాళి సుబ్బారావు రచించిన గ్రేషియస్ మూమెంట్స్ ఇన్ ద ప్రెజెన్స్ ఆఫ్ భగవాన్ పుస్తకాన్ని ఆవిష్కరించనున్నారు. ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పూర్వ సలహాదారు డాక్టరు కె.వి.రమణాచారి, విశిష్ట అతిథిగా ఆదాయపు పన్ను శాఖ పూర్వ చీఫ్ కమిషనర్ రాయసం వెంకట్రామయ్య హాజరుకానున్నారు. ప్రముఖ సాహిత్యవేత్త డాక్టరు వోలేటి పార్వతీశం అధ్యక్షత వహించనున్న ఈ సభలో ఆచార్య ముదిగొండ శివప్రసాద్, ప్రముఖ రచయిత శ్రీ వి. హర్షవర్ధన్ గౌరవ అతిథులుగా పాల్గొంటారని నిర్వాహకులు డాక్టరు ఆర్. ప్రభాకరరావు, మద్దాళి రఘురామ్ వివరించారు.

# టిటిడి శ్రీవారి దేవాలయంలో ఘనంగా ఉగాది వేడుకలు

**సైఫాబాద్, మార్చి 19 ప్రభాతవార్త:** హిమాయత్‌నగర్‌లోని టిటిడి శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయంలో గురువారం శ్రీపరాభవ నామ సంవత్సరం ఉగాది పండువ వేడుకలు వైభవంగా జరిగాయి. ఉదయం నుంచి రాత్రి వరకు వేలాది మంది భక్తులు శ్రీదేవి భూదేవి సమేత శ్రీవారిని దర్శించుకుని తరించారు. ఈ సందర్భంగా దేవాలయంలో ఉగాది అస్థానంతోపాటు స్వామి వారికి అన్ని పూజా కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. ఉగాదిని పురస్కరించుకుని టిటిడి దేవాలయాన్ని పూలమాలలతో విద్యుత్ దీపాలతో అందంగా అలంకరించింది. సాయంత్రం హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో టిటిడి పంచాంగ శ్రవణం భాస్కర భట్ల ఆంజేయశర్మ చేశారు. ఆయన పంచాంగ శ్రవణం చేస్తూ తిధి, వార, నక్షత్ర, యోగ, కరణములు తెలుసుకోవడమే పంచంగాం అర్థమన్నారు. శ్రీవారిని భక్తితో సేవిస్తే అన్ని శుభాలు కలుగుతాయన్నారు. అనంతరం ఆయా రాశుల వారికి ఈ సంవత్సరంలో కలిగే ఫలాలను తెలియజేశారు. అనంతరం ఆయన్ని దేవాలయం అర్చకులు ఘనంగా సత్కరించారు. భక్తులకు పూజారులు తీర్థ ప్రసాదాల వితరణతోపాటు అన్నదానం జరిగింది.



టిటిడి శ్రీవారి దేవాలయంలో పంచాంగ శ్రవణం చేస్తున్న ఆంజేయశర్మ

ఉగాది సందర్భం గా టిటిడి ముద్రించిన పంచాగాలు, శ్రీవారి లడ్డూ ప్రసాదాల విక్రయం జరిగింది. టిటిడి ప్రత్యేక అధి కారి యు.రమేష్, అధికారి శ్రీనివాస్ మణికంత, శ్రీవారి సేవకులు భక్తులకు సేవలు అందించారు.

### లక్ష్మీగణపతి దేవాలయంలో...

**చిక్కడపల్లి, మార్చి 19 ప్రభాతవార్త:** ఆర్టీసిక్రాస్ రోడ్స్‌లోని లక్ష్మీగణపతి దేవాలయంలో పరాభవ నామ సంవత్సర ఉగాది పండుగ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈవో లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.





ఉగాది వేడుకల్లో పాల్గొన్న ఆశ్రిత హోం బాలికలు

## పాతబస్తీలో వైభవంగా ఉగాది వేడుకులు

**చార్మినార్, మార్చి 19 ప్రభాతవార్త :** ఉగాది పండుగను ప్రజలు గురువారం భక్తి శ్రద్దలతో జరుపుకున్నారు. ప్రజలు ఉగాది పండుగ సందర్భంగా ఇళ్లను అందంగా తీర్చిదిద్దారు. కొత్త బట్టలు ధరించి సమీపంలో ఉన్న దేవాలయాలలో పూజలు నిర్వహించారు. తెలుగు ప్రజలకు ఉగాది తొలి పండుగ కావటంతో ఎంతో ఆనందోత్సాహాల మధ్య శ్రీపరాభవ నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. మామిడి తోరణాలతో ద్వారాలను అందంగా అలంకరించారు.పాతబస్తీ దూద్‌బౌలిలోని ఆశ్రిత హోంలో ఉగాది వేడుకలను వైభవంగా నిర్వహించారు.చార్మినార్ శ్రీ భాగ్యలక్ష్మీ మందిరంలో వైభవంగా ఉగాది మహోత్సవాలు ప్రారంభం అయ్యాయి. దూద్‌బౌలి, కిషన్‌బాగ్, మీరాలంమండి, పురానాపూల్‌తో పాటు పలు ప్రాంతాలలోని దేవాలయాలలో గురువారం సాయంత్రం శ్రీ పరాభవ నామ సంవత్సర పంచాంగ శ్రవణం కార్యక్రమం జరిగింది.కొత్త సంవత్సరం సందర్భంగా తయారు చేసిన ఉగాది పండుగను ప్రజలు ఎంతో ప్రీతితో ఆరగించారు.

### ఎంపి, ఎమ్మెల్యే కాలనీలో...



కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న పెద్దిరెడ్డి, చిత్రంలో రాగిడి లక్ష్మారెడ్డి తదితరులు

**జూబ్లీహిల్స్, మార్చి 19, ప్రభాతవార్త :** జూబ్లీహిల్స్‌లోని ఎంపీ ఎమ్మెల్యే కాలనీ కల్చరల్ సెంటర్‌లో ఉగాది వేడుకలను ఘనంగా నిర్వహించారు.క్లబ్ అధ్యక్షుడు ఇనుగాల పెద్దిరెడ్డి, ప్రధాన కార్యదర్శి రాగిడి లక్ష్మారెడ్డి వేడుకలను జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఉగాది పంచాంగ శ్రవణం అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. పరంపర కళాకారులు ప్రదర్శించిన మహాకాళి నృత్యం ఆద్యంతం కట్టి పడేసింది. ఈ కార్యక్రమంలో ప్రముఖ సామాజికవేత్త శిల్పా రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఉగాది సందర్భంగా సంప్రదాయ పిండివంటలతో విందును ముగించారు.

## ఎసిపి రమేష్‌కుమార్‌కు సన్మానం

**చిక్కడపల్లి, మార్చి 19(ప్రభాతవార్త):** చిక్కడపల్లి ఏసీపీ ఎల్.రమేష్‌కుమార్‌ను ఆల్ ఇండియా క్రిస్టియన్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఎకె గిడియన్ బాబు గురువారం ఘనంగా సత్కరించారు. ఎసిపి చేపడుతున్న సామాజిక సేవా కార్యక్రమాలను, విధి నిర్వహణను వారు విశేషంగా ప్రశంసించారు. విధుల్లో ప్రదర్శిస్తున్న క్రమశిక్షణ, నిబద్ధత, ప్రజల పట్ల ఉన్న అంకితభావం అభినందనీయమని గిడియన్ బాబు పేర్కొన్నారు. శాంతిభద్రతల పరిరక్షణలో కీలక పాత్ర పోషిస్తూనే, ప్రజల సమస్యలను సహానుభూతితో విని తక్షణ పరిష్కారం చూపడం ఆయన ప్రత్యేకత అని కొనియాడారు. ముఖ్యంగా యువతలో చట్టం పట్ల అవగాహన కల్పించడం, ప్రజలకు చేరువయ్యే ఫ్రెండ్లీ పోలీసింగ్ విధానాన్ని అమలు చేస్తూ, పోలీసు వ్యవస్థపై నమ్మకాన్ని పెంచుతున్న ఇలాంటి అధికారులు సమాజానికి గర్వకారణమని నాయకులు ఈ సందర్భంగా వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బిషప్ డాక్టర్ శామ్యూల్ జాన్, ఆర్గనైజింగ్ సెక్రటరీ రెవ. శాంతి కుమార్ గిల్లా, బుడిగే కలేబు తదితరులు పాల్గొన్నారు.



ఎసిపి రమేష్ కుమార్‌ను సత్కరిస్తున్న డాక్టర్ ఎ.కె.గిడియన్‌బాబు



పంచాంగశ్రవణం చేస్తున్న వేదపండితులు బుగ్గాలక్ష్మీపతిశర్మ తదితరులు

## ఆంజనేయస్వామి దేవాలయంలో పంచాంగ శ్రవణం

**చిక్కడపల్లి, మార్చి 19 ప్రభాతవార్త:** పరాభవ నామ సంవత్సర ఉగాది సందర్భంగా వివేక్‌నగర్ శ్రీఆంజనేయస్వామి దేవాలయంలో గురువారం పంచాంగ శ్రవణం కార్యక్రమం జరిగింది. ఆలయం పునర్‌నిర్మాణ కమిటీ చైర్మన్ సుధాకర్, ఈవో మాచర్ల దేవనాథం, ముఖ్యఅర్చకులు బుగ్గాలక్ష్మీపతి శర్మ, అర్చకులు కందాళ వెంకటాద్రి. కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రాచీనమైనది ఆయుర్వేదం వైద్యం : ఎమ్మెల్యే

**జూబ్లీహిల్స్, మార్చి 19, ప్రభాతవార్త :** ఆయుర్వేద వైద్యం ఎంతో ప్రాచీనమైనదని, విశ్వసించదగినదని జూబ్లీహిల్స్ ఎమ్మెల్యేల వల్లాల నవీన్‌యాదవ్ అన్నారు. బంజారాహిల్స్ రోడ్ నెంబర్ 2లో నూతనంగా ఏర్పాటు చేసిన త్రినయ ఆర్య వైద్యశాలను ఆయన గురువారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆయుర్వేదం మన పురాతన, సంప్రదాయ వైద్యశాస్త్రం అన్నారు. సేవా దృక్పథంతో ఏర్పాటుచేసిన ఈ ఆర్య వైద్యశాల వల్ల వేలాదిమంది ఆరోగ్యాలను కాపాడుకుంటున్నారని అన్నారు. ఆయుర్వేద వైద్యాన్ని పొందేందుకు వేరే రాష్ట్రాలకు వెళ్లే అవసరం లేకుండా హైదరాబాద్‌లో అందుబాటులోకి తీసుకురావడం అభినందనీయమన్నారు. కొటక్కల్ ఆయుర్వేద ఆర్య వైద్యశాల మేనేజింగ్ ట్రస్టీ డాక్టర్ పి మాధవన్ కుట్టి వారియర్ మాట్లాడుతూ.. ప్రతి ఏటా దేశంలో 20 లక్షల మందికి పైగా ఆయుర్వేద వైద్యాన్ని వినియోగిస్తున్నారన్నారు. ఇది నమ్మదగిన వైద్యమని అన్నారు. కార్యక్రమంలో కోటక్కల్ ఆర్య వైద్యశాల సీఈవో హరి కుమార్, జోగేష్, రాజేంద్రన్ తదితరులు పాల్గొన్నారు.

## రంజాన్ కానుకల పంపిణీ

**ఖైరతాబాద్, మార్చి 19(ప్రభాతవార్త):** రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం ముస్లిం మైనార్టీలకు అందజేస్తున్న రంజాన్ కానుకల పంపిణీ కార్యక్రమం ఖైరతాబాద్ నియోజకవర్గంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఖైరతాబాద్ డివిజన్‌లోని కుతుబ్ షాహి మస్జిద్ (బడి మస్జిద్) వద్ద ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో కంటెస్టెడ్ ఎమ్మెల్యే, మాజీ కార్పొరేటర్ పి. విజయ రెడ్డి పేద ముస్లిం మైనార్టీ సోదరులకు రంజాన్ కానుకలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న ఈ కానుకలు పేద కుటుంబాలకు ఎంతో ఉపయుక్తంగా ఉంటాయని తెలిపారు. రంజాన్ మాసం సౌభ్రాతృత్వం, సేవాభావానికి ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మస్జిద్ కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు, ముస్లిం మైనార్టీ సోదరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రంజాన్ పండుగకు మసీదుల ముస్తాబు

**ఖైరతాబాద్, మార్చి 19(ప్రభాతవార్త):** రంజాన్ పండుగను పురస్కరించుకుని ఖైరతాబాద్ నియోజకవర్గ పరిసర ప్రాంతాల్లోని మసీదులు ముస్తాబయ్యాయి. రంజాన్ నెల సందర్భంగా మసీదులను శుభ్రపరిచి, రంగురంగుల లైట్లతో అలంకరించారు. ప్రార్థనలకు వచ్చే భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించేందుకు ఏర్పాట్లు చేశారు. స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొని నమాజ్ నిర్వహించేందుకు సిద్ధమవుతున్నారు. రంజాన్ పండుగ సందర్భంగా భక్తి, సౌభ్రాతృత్వ వాతావరణం నెలకొంది.

## అనాథాశ్రమంలో ఉగాది వేడుకలు



అనాథ ఆశ్రమంలో చిన్నారులకు పోల్లేలు అందచేసిన శంకర్‌యాదవ్

**బేగంబజార్, మార్చి 19 ప్రభాతవార్త:** స్వచ్ఛంద సంస్థలు, ప్రజా ప్రతినిధులు, సంఘ సేవకులు ఆధ్వర్యంలో కొనసాగుతున్న సేవా కార్యక్రమాలకు తమ వంతు సహాయ సహకారాలను అందించాలని మాజీ కార్పొరేటర్ గొంటి శంకర్‌యాదవ్ పిలుపు నిచ్చారు.ప్రతియేటా మాదిరిగానే ఈయేడు కూడా ఉస్మాన్‌గంజ్‌లో భాగ్యనగర్ అయ్యప్పసేవా సమితి ఆధ్వర్యంలో కొనసాగుతున్న అనాథాశ్రమంలో ఉన్న చిన్నారుల మధ్య ప్రతియేటా మాదిరిగానే ఈఏడు ఉగాది పండుగను జరుపుకున్నారు. ఆల్పహారం తోపాటు పోల్లేలు, పులిహోరా, తదితర ఆల్పహారాన్ని అందచేశారు. కార్య క్రమంలో బిజెపి యువనాయకులు జి.తరుణ్‌యాదవ్ జెల్లా శ్యామ్ యాదవ్, సుధీర్ సింగ్, మహేష్ కాకా, జి.అశోక్‌యాదవ్, బండ క్రాంతి కుమార్, అర్జున్‌యాదవ్, దుర్గాయాదవ్, శిరీషయాదవ్, అరుణ్‌కుమార్ సింగ్, సతీష్, వెంకటేష్ పాల్గొన్నారు.

# 27వ తేదీన సీతారాంబాగ్ రామాలయం నుంచి శ్రీరామ శోభయాత్ర

**గోషామహల్, మార్చి 19 ప్రభాతవార్త:** శ్రీరామ నవమి ఉత్సవాలను భక్తి శ్రద్దల మధ్య జరుపుకోవాలని భాగ్యనగర్ శ్రీరామ నవమి ఉత్సవ సమితి ఉత్సవ కమిటి చైర్మన్ డాక్టర్ భగవంత్ రావు, ప్రధాన కార్యదర్శి గోవింద్‌రాఠిలు పిలుపు నిచ్చారు. ఈ మేరకు బహెతీభవన్‌లో ఏర్పాటు కార్యక్రమంలో ఉత్సవ సమితి కార్యాల యాన్ని ప్రారంభించారు. గురువారం ఉగాది పండుగను పురస్కరించుకుని ముందుగా గణపతి పూజ ప్రారంభించి గోపూజ చేశారు. అధ్యక్షులు డాక్టర్ భగవంత్‌రావు, ప్రధాన కార్యదర్శి గోవింద్ రాఠి మాట్లా డుతూ 2010 సంవత్సరం నుంచి భాగ్యనగర్ శ్రీరామనవమి ఉత్సవ సమితి ఆధ్వర్యంలో శ్రీరాముని శోభయాత్రను నిర్వహించడం జరుగు తుందన్నారు. అన్ని ప్రభుత్వ విభాగాల అధికారులతోపాటు పోలీసు యంత్రాంగం సహకారం అందిస్తున్నారన్నారు. ముఖ్యంగా సనాతన ధర్మాన్ని కాపాడేందుకు శోభయాత్రలు అవసమన్నారు. కలసికట్టుగా ఉత్సవాలను నిర్వహించడం జరుగుతుం దన్నారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ సమితి ఉపాధ్యక్షులు మాజీ కార్పొరేటర్ మెట్టు వైకుంఠం, గోల్కొండ జిల్లా బిజెపి అధ్యక్షులు టి. ఉమామహేంద్ర, కరోడిమల్ నర్సింగ్‌పూరియా, శ్రీరామ్ వ్యాస్, నటరాజ్ నామ్‌దారి, బిఆర్ఎస్ మహిళా నాయకురాలు శాంతిదేవి, బిజెపి మహిళా నాయకురాలు అరుణజ్యోతి, మాజీ ఎస్సీ కమి షన్ సభ్యులు కె.రాములు, మాజీ కార్పొరేటర్లు వై. కృష్ణ, వెంకట్‌రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు ప్రేమ్ కుమార్ అగర్వాల్, శ్రీనివాస్‌యాదవ్ పాల్గొన్నారు.





మాట్లాడుతున్న భాగ్యనగర్ శ్రీరామ నవమి ఉత్సవ కమిటి ప్రతినిధులు

## ఆలయంలో భక్ష్యాల పంపిణీ

**కంటోన్మెంట్, మార్చి 19 ప్రభాతవార్త:** పరాభవ నామ సంవత్సరంలో అందరికి విజయం, ఆనందం అష్టశ్వర్యాలు కలిగి సుఖశాంతులతో జీవించాలని కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్ ఆకాంక్షించారు. ఉగాది పండుగ సందర్భంగా న్యూ బోయినపల్లి బాపూజీనగర్‌లోని శ్రీదేవి నల్లపోచమ్మ ఆలయంలో దాత చలపతి, శ్రీదేవి ముత్యాలమ్మ ఆలయంలో దాత మధుగౌడ్ ఆధ్వర్యంలో భక్ష్యాల(పోలేలు) పంపిణి కార్యక్రమంలో జంపన ప్రతాప్ ముఖ్య అతిధిగా హాజరై పంపిణీ చేసారు. కార్యక్రమంలో ముత్యాలమ్మ ఆలయ చైర్మన్ దుర్గయ్య,కొమరయ్య, నగేష్, శ్రీకాంత్, లక్ష్మణ్, నర్సింగ్‌రావు, మల్లేష్, పరశురాం, నల్లపోచమ్మ ఆలయ కమిటీ సభ్యులు అజిత్‌కళ్యాణ్, ప్రేమ్‌ముదిరాజ్, నర్సింహా, రామరావు పాల్గొన్నారు.

## గాంధీనగర్‌లో అయ్యప్ప అన్నప్రసాద వితరణ

**చిక్కడపల్లి, మార్చి, 19 (ప్రభాతవార్త) :** అఖిల భారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి గాంధీనగర్ శాఖ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. గాంధీనగర్‌లో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి బిజెపి సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ ఎ. వినయ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై, అన్నదానాన్ని ప్రారంభించి ప్రసంగించారు. ప్రతి నెల అమావాస్య రోజున క్రమం తప్పకుండా అయ్యప్ప స్వామి వారి ప్రసాదం పేరుతో వందలాది మంది పేదలకు అన్నదానం చేయడం అభినందనీయమని కొనియాడారు. ఇటువంటి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న సమితి నిర్వాహకులు సోమిషెట్టి శ్రీనివాస్‌కు, సభ్యులకు అయ్యప్ప స్వామి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు రత్న సాయి చంద్, జ్ఞానేశ్వర్, సాయి గౌడ్, శ్రీనివాస్ గుప్తా, అలాగే కమిటీ సభ్యులు అమర్నాథ్, వీరేష్, అనిల్ కుమార్, శ్రీధర్, మోతే చంద్రశేఖర్, పబ్బా శ్రీనివాస్ పాల్గొన్నారు.

## కాంగ్రెస్ కార్యాలయంలో ఉగాది వేడుకలు

**ఖైరతాబాద్, మార్చి 19 (ప్రభాతవార్త):** ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని ఖైరతాబాద్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఉగాది వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉగాది పచ్చడిని సంప్రదాయ పద్ధతిలో తయారు చేసి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కంటెస్టెడ్ ఎమ్మెల్యే, మాజీ కార్పొరేటర్ పి. విజయ రెడ్డి పాల్గొని పూజలు నిర్వహించారు. ఆమెతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని ఉగాది పండుగను ఆనందంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఉగాది పచ్చడిని పంపిణీ చేసి, కొత్త సంవత్సరంలో అందరికీ శుభాలు కలగాలని ఆకాంక్షించారు.

## ఎమ్మెల్యే కృష్ణారావును కలిసిన బిఆర్ఎస్ శ్రేణులు

**కెపిహెచ్‌బి కాలనీ, మార్చి 19, ప్రభాతవార్త:** కూకట్‌పల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుకి, నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ కోఆర్డినేటర్ సతీష్ అరోరాలకు కూకట్‌పల్లి నియోజకవర్గానికి చెందిన పలువురు బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు గురువారం ఉగాది శుభాకాంక్షలు తెలియజేశారు. ఉగాది పండుగ సందర్భంగా వారి క్యాంప్ కార్యాలయంలో కలిసి, తెలుగు నూతన సంవత్సర (ఉగాది) శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో కూకట్‌పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్, కూకట్‌పల్లి నియోజకవర్గ ఎస్సీ విభాగ అధ్యక్షులు బొట్టు విష్ణు, కూకట్‌పల్లి రామాలయం మాజీ చైర్మన్ టిఆర్ఎస్ పార్టీ నాయకులు ఇన్ శ్రీనివాస రావు(తులసిరావు) మర్యాద అశోక్ తదితరులు శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో ఉన్నారు.

## మహిళా జర్నలిస్టులకు సత్కారం

**రవీంద్రభారతి, మార్చి 19 (ప్రభాతవార్త) :** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శ్రీఆకాంక్ష చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పూర్వ సలహాదారు డాక్టర్ కె.వి.రమణాచారి కార్యాలయంలో వివిధ రంగాలకు చెందిన మహిళలకు, మహిళా జర్నలిస్టులకు సత్కార సభ నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ వోలేటి పార్వతీశం మాట్లాడుతూ అంతరిక్షంలో ఏడాదికిపైగా గడిపిన సునీతావిలియమ్స్ మహిళల ఆత్మస్థైర్యానికి నిదర్శనమని చెప్పారు. డాక్టర్ కె.వి. రమణ మాట్లాడుతూ ప్రతిభను గుర్తించి గౌరవించినప్పుడు, ఆ సత్కారం పొందిన వారికి ఆత్మసంతృప్తి కలుగుతుందని వివరించారు. యువ కళావాహిని అధ్యక్షుడు లంక లక్ష్మీనారాయణ అధ్యక్షత వహించి మాట్లాడుతూ, పాలపర్తి సంధ్య తండ్రి ఆకాంక్ష మేరకు ఈ సంస్థను స్థాపించి ఎనిమిదేళ్లుగా సామాజిక, కళా వికాస కార్యక్రమాలు నిర్వహిస్తూ గుర్తింపు పొందారని ప్రశంసించారు. మహిళా జర్నలిస్టులు డాక్టర్ సలీమ, డాక్టర్ వాకా మంజుల రెడ్డి, డాక్టర్ వైజయంతి, సుజిత, డాక్టర్ విద్యాభార్గవితో పాటు విద్యావేత్త డాక్టర్ మమత, గాయని పద్మావతి, సేవా కార్యకర్త తులసీ పద్మ తదితరులకు అందించారు.సంస్థ వ్యవస్థాపకురాలు సంధ్యారాణి నివేదిక సమర్పించగా, మోహన్ కృష్ణ వ్యాఖ్యాతగా వ్యవహరించారు.

## ఘనంగా పంచాంగ శ్రవణం

**హైదరాబాద్, మార్చి 19 ప్రభాతవార్త :** నల్లకుంట పాతరామలయంలో శ్రీపరాభవనామ సంవత్సర ఉగాది వేడుకలు ఘనంగా జరిగాయి. ఆలయ ప్రాంగణంలో జరిగిన ఈ వేడుకలను పురస్కరించుకొని ఆలయ ప్రధాన పూజారి, వేదపండితుడు బ్రహ్మశ్రీ కె.ఆనంతాచార్యులు ముందుగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఆయన పంచాంగ శ్రవణం చేశారు. ఈ వేడుకల్లో పాల్గొన్న భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. దేవాలయ ధర్మకర్త జి.కార్తిక్‌బాబునాయుడు ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలకు భక్తులు పెద్దఎత్తున పాల్గొని పంచాంగ శ్రవణం ఆలకించారు. ఈ సందర్భంగా అనంతాచార్యులు మాట్లాడుతూ ఆలయంలో కొలువుతీరిన శ్రీసీతారామచంద్రస్వాములకు శ్రీరామ నవమి బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈనెల 25న ధ్వజారోహణం, గరుడ పూజ, 26న మంగళస్నానం, ఎదుర్కోలు, 27న ఉదయం 6గంటలకు అభిషేకం, 9 గంటలకు మహాపూర్ణాహుతి, ఉదయం 10 గంటలకు కళ్యాణోత్సవం, మధ్యాహ్నం అన్నప్రసాదం, సాయంత్రం స్వామివారికి రథోత్సవం, 28న సాయంత్రం పుష్పయాగం నిర్వహించనున్నట్లు తెలిపారు. భక్తులు పెద్దఎత్తున బ్రహ్మోత్సవాల్లో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## టిపిసిసి కార్యదర్శిగా ధన్‌రాజ్‌మాదిగ

**గన్‌ఫౌండ్రి, మార్చి 19 ప్రభాతవార్త:** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటి కార్యదర్శిగా మాజీ సెట్విన్ డైరెక్టర్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఎస్. ధన్‌రాజ్‌మాదిగ నియమితులయ్యారు. ఈ మేరకు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు మహేష్‌కుమార్‌గౌడ్ ఎస్.ధన్‌రాజ్‌మాదిగను నూతన కార్యదర్శిగా నియమించినట్లు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా ఎస్.ధన్‌రాజ్‌మాదిగ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి కాంగ్రెస్ కార్యదర్శిగా నియమించినందుకు ప్రదేశ్ కమిటి అధ్యక్షులు మహేష్‌కుమార్ గౌడ్, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, రాజ్యసభ సభ్యులు ఎం.అనిల్‌కుమార్ యాదవ్, మాజీ పార్లమెంట్ సభ్యులు అంజన్నకు ప్రత్యేక ధన్యావాదాలు తెలిపారు. అంతేకాకుండా కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తానన్నారు. కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలోకి తీసుకు వెళ్లి మహానగరంలో రాబోయే ఎన్నికలకు కాంగ్రెస్‌పార్టీని తనవంతుగా పార్టీని బలోపేతం చేస్తామన్నారు.

## ప్రజలు సుఖసంతోషాలతో జీవించాలి

### ఎమ్మెల్యే శ్రీగణేష్

**కంటోన్మెంట్, మార్చి 19 ప్రభాతవార్త:** ప్రజలు ఆయురారోగ్యాలతో అష్ట ఐశ్వర్యాలతో వర్ధిల్లాలని ఎమ్మెల్యే శ్రీగణేష్ అన్నారు. ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని బొమ్మల రామారాం,చీకటి మామిడిలో ప్రసిద్ధిగాంచిన తిరుమలనాథ స్వామి దేవాలయంలో నిర్వహించిన వార్షిక బ్రహ్మోత్సవాల వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీగణేష్‌కు ఆలయ పాలక మండలి సభ్యులు అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి స్వామి వారి దర్శనం చేయించి తీర్థప్రసాదాలు అందజేసి వేద పండితులచే ఆశీర్వచనం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఫౌండర్ చైర్మన్ మచ్చ శ్రీదేవీ,చంద్రమౌలి గౌడ్, బలరామ్, సర్పంచ్ నాగరాజు, శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి కార్యాలయంలో ఉగాది వేడుకలు

**కెపిహెచ్‌బి కాలనీ, మార్చి 19, ప్రభాతవార్త :** కొత్త ఆశలను వెంటబెట్టుకొని వస్తున్న శ్రీపరాభవ నామ సంవత్సర ఉగాది పండుగ సందర్భంగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వద్దేపల్లి రాజేశ్వరరావు గురువారం కూకట్‌పల్లిలోని ఆయన కార్యాలయంలో కార్యకర్తలు, నాయకులతో కలిసి ఉగాది పండుగను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కార్యకర్తలకు, నాయకులకు స్వయంగా ఉగాది పచ్చడిని అందజేసి ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. అనం తరం ఆయన మాట్లాడుతూ ఉగాది పండుగ కొత్త ఆరంభా లకు, కొత్త ఆశయాలకు ప్రతీకగా నిలుస్తుందని తెలిపారు. ఉగాది పచ్చడి లోని ఆరు రుచులు మన జీవితంలోని సుఖదుఃఖాలను సూచిస్తాయని, ప్రతి పరిస్థితినీ సమానంగా స్వీకరించాలి అనే సందేశాన్ని ఈ పండుగ ఇస్తుందని పేర్కొ న్నారు. ప్రజల జీవితాల్లో ఆనందం, ఐశ్వర్యం నిండాలని, రాష్ట్రం అభివృద్ధి పథంలో మరింత ముందుకు సాగాలని ఆకాంక్షి ంచారు.




అంకుశాపూర్‌లో చలివేంద్రం ప్రారంభిస్తున్న రెడ్డి సంఘం నాయకులు

## రెడ్డి సంఘం అధ్యక్షులుగా కార్తీక్‌రెడ్డి ఎన్నిక

**-చలివేంద్రం ప్రారంభం**

**ఘట్‌కేసర్, మార్చి 19, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ సర్కిల్ ఎదులాబాద్ డివిజన్ అంకుశాపూర్‌లో రెడ్డి సంఘం నూతన కార్యవర్గాన్ని ఎంపిక చేశారు. గురువారం ఉదయం రెడ్డి సంఘం సమావేశం నిర్వహించగా సభ్యులు చర్చించి నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అంకుశాపూర్ రెడ్డి అధ్యక్షులుగా బద్దం కార్తీక్‌రెడ్డి ఎన్నిక కాగా ఉపాధ్యక్షులుగా చింతల గోపాల్‌రెడ్డి, అర్థ కొండలురెడ్డి, మామిడి దామోదర్‌రెడ్డి, ప్రధానకార్యదర్శిగా సామల రాజశేఖర్‌రెడ్డి, కోశాధికారిగా అర్థ మహిపాల్‌రెడ్డిలను ఎన్నుకున్నారు. అనంతరం రెడ్డి సంఘం ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేసి ప్రారంభించారు. వేసవికాలంలో బాటసారుల దాహార్తిని తీర్చేందుకు చౌరస్తాలో త్రాగునీరు అందించేందుకు చలివేంద్రం అందుబాటులోకి తెచ్చామని రెడ్డి సంఘం అధ్యక్షులు కార్తీక్‌రెడ్డి తెలిపారు. ఈకార్యక్రమంలో రెడ్డి సంఘం కార్యవర్గంతో పాటు రెడ్డి సంఘం వ్యవస్థాపకులు మోర రాజిరెడ్డి, అర్థ బుచ్చిరెడ్డి, కొమ్మిడి దామోదర్‌రెడ్డి, కొత్తకాపు జైపాల్‌రెడ్డి, బద్దం నర్సింహ్మారెడ్డి, బీరెడ్డి మల్లారెడ్డి, అర్థ భాస్కర్‌రెడ్డి, పడమటి వెంకట్‌రెడ్డి, పైలా బాల్‌రెడ్డి, చింతల కృష్ణారెడ్డి, సూరికంటి సత్తిరెడ్డి, అర్థ బక్కారెడ్డి, మోర శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## 23న భగత్ సింగ్ విగ్రహావిష్కరణ

**షాద్‌నగర్, మార్చి 19, ప్రభాతవార్త :** షాద్నగర్ పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయం ఎదురుగా ఈనెల 23న భగత్ సింగ్ విగ్రహ ఆవిష్కరణ, వర్ధంతి సభను జయప్రదం చేయాలని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, వివిధ ప్రజా సంఘాలు నాయకులు ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ కార్యాలయంలో భగత్ సింగ్ విగ్రహావిష్కరణ కరపత్రాలను విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా 23న జరిగే భగత్ సింగ్ విగ్రహావిష్కరణ సభకు ప్రధాన వక్తలుగా వాగ్గేయకారుడు శాసనమండలి సభ్యులు గోరేటి వెంకన్న, ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ ఆమంచి నాగేశ్వర్ వక్తలుగా తాళ్ల నాగరాజు ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనగంటి వెంకటేష్ డివైఎఫ్ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాల్గొన్నారు.

## మైలారంలో ఘర్షణ

**ధారూర్, మార్చి 19, ప్రభాత వార్త:** ఇద్దరు వ్యక్తుల మధ్య చోటుచేసుకున్న వాగ్వాదం ఘర్షణకు దారితీసింది. స్థానికులు,పోలీసులు వివరాలు ఇలా ఉన్నాయి.ధారూర్ మండల పరిధిలోని మైలారం గ్రామంలో బుధవారం రాత్రి గ్రామానికి చెందిన పిచ్చకుంట్ల వెంకటేశం, పిచ్చకుంట్ల శ్రీశైలం మధ్య స్వల్ప విషయమై మాట మాట పెరిగింది. ఈ వివాదం కాస్తా ముదిరి ఇరువురు పరస్పరం దాడులకు దిగారు. ఒకరిపై ఒకరు దాడి చేసుకోగా అందులో వెంకటేశంకు తలకుగాయమైంది. ఈ ఘటనపై సమాచారం అందుకున్న పోలీ సులు రంగంలోకి దిగారు. బాధితులు ఇచ్చిన ఫిర్యాదుల మేరకు ఒకరిపై ఒకరు పరస్పరం కేసులు నమోదు చేసినట్లు సిఐ రఘురాం తెలిపారు. ప్రస్తుతం ఈ ఘటనపై దర్యాప్తు కొనసాగుతోందని చెప్పారు.

## నేతాజీ యువజన సంఘం అధ్యక్షులుగా వినోద్‌కుమార్

**ఘట్‌కేసర్, మార్చి 19, ప్రభాతవార్త:** ఎంఎంసి ఘట్‌కేసర్ సర్కిల్ ఎదులాబాద్ డివిజన్ ఘణాపూర్‌లో నేతాజీ యువజన సంఘం నూతన కార్యవర్గాన్ని ఎంపిక చేశారు. గురువారం సంఘం సభ్యుల సమావేశం ఏర్పాటు చేసి చర్చించి అందరి ఆమోదంతో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నేతాజీ యూత్ అధ్యక్షులుగా వేముల వినోద్‌కుమార్‌గౌడ్, ఉపాధ్యక్షులుగా పైళ్ల శ్రీకర్‌రెడ్డి, వేముల అరవింద్‌గౌడ్, కీస శివగౌడ్, కోశాధికారిగా వేముల మనోజ్‌గౌడ్, సంయుక్త కార్యదర్శులుగా మండల శరత్‌గౌడ్, వేముల అక్షయ్‌గౌడ్‌లను ఎంపిక చేశారు. సంఘం సలహాదారులుగా వేముల వెంకటేశ్‌గౌడ్, కట్కూరి భానుగౌడ్, వేముల శ్రీనివాస్‌గౌడ్, వేముల అభిలాష్‌గౌడ్‌లను నియమించుకున్నారు. ఈసందర్భంగా మేడ్చల్ బిబ్లాక్ అధ్యక్షులు వేముల మహేశ్‌గౌడ్ నేతాజీ యూత్ కార్యవర్గాన్ని శాలువాలతో సన్మానించి అభినందించారు. సమాజహితం కోసం యూత్ సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టాలని ఆయన సూచించారు. ఈకార్యక్రమంలో మాజీ ఉపసర్పంచులు వేముల సత్తయ్యగౌడ్, వేముల పరమేశ్‌గౌడ్, నాయకులు వేముల భాస్కర్‌గౌడ్, వేముల కేశవనాథంగౌడ్, మాజీ వార్డుసభ్యులు వేముల శంకర్‌గౌడ్, కాంగ్రెస్ అధ్యక్షులు వేముల రాజుగౌడ్, గౌడ సంఘం మాజీ అధ్యక్షులు తాటికొండ మల్లేశ్‌గౌడ్, నేతాజీ యూత్ మాజీ అధ్యక్షులు వేముల వెంకటేశ్‌గౌడ్, వేముల విక్రమ్‌గౌడ్, వేముల అభిషేక్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు. ఘణాపూర్ నేతాజీ యూత్ అధ్యక్షులుగా వేముల వినోద్‌కుమార్‌గౌడ్ ఎన్నిక కావడం పట్ల రాఘవేందర్‌రెడ్డి, చెన్నారెడ్డి, విక్రమ్‌గౌడ్‌లు హర్షం వ్యక్తం చేస్తూ శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.



నేతాజీ యూత్ అధ్యక్షులు వినోద్‌ను సన్మానిస్తున్న మహేశ్‌గౌడ్

# 300 మందికి 'సిఎం సహాయ నిధి'

**బాధిత కుటుంబాలకు రూ.1.50 కోట్లు మంజూరు**
**పేదల పెన్నిది కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోంది**
**- షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్.**

**షాద్‌నగర్ రూరల్, మార్చి 19, ప్రభాతవార్త :** పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తోందని షాద్‌నగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. గురువారం షాద్‌నగర్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నందిగామ, కొత్తూరు, కేశంపేట మండలాలకు చెందిన లబ్ధిదారులకు సిఎం సహాయ నిధి చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. నియోజకవర్గంలో మొత్తం 300 మంది బాధితులకు రూ.1.50కోట్ల విలువైన చెక్కులు మంజూరు కాగా గురువారం నందిగామ, కొత్తూరు, కేశంపేట మండలాలకు చెందిన 110 మంది లబ్ధిదారులకు రూ.45లక్షల 84వేల ఆర్థిక సాయాన్ని ఆయన స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ... అనారోగ్యంతో ఆర్థిక ఇబ్బందులు పడుతున్న కుటుంబాలకు సీఎం రిలీఫ్ పండ్ ఒఒక వరమని కొనియాడారు.. గడిచిన రెండేళ్ల కాలంలో కాంగ్రెస్ పార్టీ పేద ప్రజలకు అండగా నిలుస్తూ అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందేలా చూసిందని వివరించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర భవిష్యత్తు కోసం రూపొందించిన ప్రజా ప్రణాళిక విజయవంతంగా కొనసాగుతోందని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు కేవలం కాగితాలకే పరిమితం కాకుండా నేరుగా లబ్ధిదారుల దరికి చేరుతున్నాయని ఆయన ధీమా వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో నియోజకవర్గ అభివృద్ధికి మరిన్ని నిధులు కేటాయించి షాద్‌నగర్‌ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, మండల స్థాయి అధికారులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.



చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్.

# హోటల్ బిల్లుల్లో 'గ్యాస్ ఛార్జీ'..!

**హైదరాబాద్, మార్చి 19 ప్రభాతవార్త**

నగరంలోని హోటళ్లు, రెస్టారెంట్లలో టిఫిన్ చేసినా, భోజనం చేసినా బిల్లు చూసి కస్టమర్లు బెంబేలెత్తిపోతున్నారు.ఇప్పటికే పెరిగిన ధరలతో సతమతమవుతుంటే, తాజాగా 'గ్యాస్‌ఛార్జీ' పేరు తో అదనపు వడ్డన మొదలైంది. ఒక్కో బిల్లుపై రూ. 20 నుంచి రూ. 30 వరకు అదనంగా వసూలు చేయడం ఇప్పుడు నగరంలో చర్చనీ యాంశంగా మారింది. నగరంలోని అమీర్‌పేట, బంజారాహిల్స్, చిక్కడపల్లి, కాచిగూడ, బోడుప్పల్ వంటి ప్రాంతాల్లోని చిన్న, మధ్యతరహా హోటళ్లలో ఈ ధోరణి ఎక్కువగా కనిపిస్తోంది. మెనూ కార్డులో ధరలు యథాతథంగానే ఉంచి, బిల్లు చివరలో గ్యాస్ ఛార్జీ అని కొత్త కాలమ్‌ను చేరుస్తున్నారు. ఆర్డర్ ఇచ్చే సమయంలో ఈ విష యం చెప్పకపోవడంతో, బిల్లు చేతికి వచ్చాక కస్టమర్లు హోటల్ నిర్వాహకులతో వాగ్వాదానికి దిగుతున్నారు. వంట గ్యాస్ ధరలు విపరీతంగా పెరగడం వల్లే ఈ నిర్ణయం తీసుకోవాల్సి వచ్చిం దని హోటల్ యజమానులు చెబుతున్నారు. "మెనూ ధరలు పెంచితే కస్టమర్లు తగ్గిపోయే ప్రమాదం ఉంది, అందుకే తాత్కాలికంగా ఈ సర్ ఛార్జీని విధిస్తున్నాం" అని అమీర్‌పేటలోని ఒక రెస్టారెంట్ మేనేజర్ పేర్కొన్నారు. చాలా హోటళ్లలో మెనూ కార్డులో ఉన్న ధరలకే ఆహార పదార్థాలను విక్రయిస్తున్నట్లు కనిపిస్తున్నా, చివరకు బిల్లు ఇచ్చే సమయంలో మాత్రం అదనంగా రూ. 20 నుంచి రూ. 30 వరకు 'గ్యాస్ ఛార్జీ' అని వసూలు చేస్తున్నారు. ఉదాహరణకు.. రూ. 79 విలువైన దోశ తింటే,దానికి అదనంగా రూ. 30 గ్యాస్‌ఛార్జీ కలిపి మొత్తం రూ.109 వసూలు చేస్తున్న సంఘటనలు వెలుగులోకి వస్తున్నాయి. ఆర్డర్ ఇచ్చే సమయంలో ఈ విషయం చెప్పక పోవడంతో



కస్టమర్లు నిర్వాహకులతో వాగ్వాదా నికి దిగుతున్నారు.. ధరల భారం తగ్గించుకోవ డానికి కొన్ని హోటళ్లు ఆహార పదార్థాల పరి మాణాన్ని తగ్గిస్తున్నాయి. గ్యాస్ ఖర్చును తగ్గించు కోవడానికి ఇండక్షన్ స్టౌవ్‌ల వినియోగంపై యాజమాన్యాలు దృష్టి సారిస్తున్నాయి. ఏదైనా అదనపు ఛార్జీ ఉంటే ముందే స్పష్టంగా చెప్పా లని లేదా మెనూ ధరల్లోనే చేర్చాలని వినియోగ దారులు డిమాండ్ చేస్తున్నారు. హోటళ్లు ఏ రకమైన అదనపు ఛార్జీలు వసూలు చేసినా, అది వినియోగదారుడికి ముందే తెలిసి ఉండాలి.ప్రభు త్వం లేదా పౌరసరఫరాల శాఖ ఇలాంటి అడ్డ గోలు వసూళ్లపై దృష్టి సారించి, వినియోగదారు లకు రక్షణ కల్పించాలని సామాజిక కార్యకర్తలు కోరుతున్నారు. ఏదిఏమైనా, సామాన్యుడి జేబు కు చిల్లు పెడుతున్న ఈ గ్యాస్ సెగపై పౌర సమాజం నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవు తోంది. ప్రభుత్వం లేదా సంబంధిత అధికారులు స్పందించి ఈ అదనపు ఛార్జీలపై స్పష్టత ఇవ్వాలని కోరుతున్నారు.



ఇఫ్తార్‌విందులో పాల్గొన్న డిసిసి అధ్యక్షులు వజ్రేశ్‌యాదవ్, ముజీబ్

## మతసామరస్యానికి ప్రతీకగా ఇఫ్తార్ విందులు

**ఘట్‌కేసర్, మార్చి 19, ప్రభాతవార్త:** మైనారిటీ సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పలు పథకాలను అమలు చేస్తుందని మేడ్చల్ డిసిసి అధ్యక్షులు తోటకూర వజ్రేశ్‌యాదవ్ అన్నారు. ఎంఎంసి ఘట్‌కేసర్ డివిజన్ జమామస్జీదు ఆవరణలో నిర్వహించిన ఇఫ్తార్ విందులో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా ఏర్పాటు చేసిన ఇఫ్తార్‌లో ఆయన పాల్గొని ఉపవాసదీక్ష చేస్తున్న ముస్లీం సోదరులకు ఖర్జూర పండ్లు తినిపించి దీక్షను విరమింపచేశారు. వజ్రేశ్‌యాదవ్‌తో పాటు రాష్ట్ర హజ్‌కమిటీ సభ్యులు ముజీబుద్దిన్, మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్యయాదవ్, మేడ్చల్ బిబ్లాక్ అధ్యక్షులు వేముల మహేశ్‌గౌడ్‌లు ఇఫ్తార్‌కకు విచ్చేశారు.

ఈసందర్భంగా ముస్లీం సోదరులు వారిని శాలువాతో సన్మానించగా రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రభుత్వం రంజాన్ తోఫా కింద ముస్లీలకు కానుకలు అందించిందని వజ్రేశ్‌యాదవ్ చెప్పారు. ఈకార్యక్రమంలో మస్జీదు కమిటీ అధ్యక్షులు సయ్యద్ అబ్దుల్ అజీజ్, మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు మామిండ్ల ముత్యాలుయాదవ్, ప్రధానకార్యదర్శి బర్ల రాధాకృష్ణ, ఉపాధ్యక్షులు వాజీత్, మైనారిటీసెల్ జిల్లా కార్యదర్శి ఎం.ఎ.రహమాన్, మున్సిపల్ అధ్యక్షులు ఎం.ఎ.ఫారూఖ్, మాజీ కౌన్సిలర్ కడుపొల్ల మల్లేశ్, డిసిసి కార్యదర్శి ఉల్లి అంజనేయులు, మాజీ సర్పంచ్ మెడబోయిన వెంకటేశ్, మాజీ వార్డుసభ్యులు ఎండి.రహీముద్దిన్, బొక్క ప్రభాకర్‌రెడ్డి, మీసాల సుధాకర్‌రావు, కొమురవెల్లి ఉత్సవకమిటీ సభ్యులు మెరుగు నరేశ్‌గౌడ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బొక్క సంజీవరెడ్డి, నాయకులు రఫియుద్దిన్, మహ్మద్ అబ్దుల్‌ఖయ్యూమ్, ఎండి.సిరాజుద్దిన్, బొక్క సత్తిరెడ్డి, బాబుల్, అశ్రఫ్, షఫీదినే, మస్జీదు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ రాజ్యాంగ విరుద్ధం

**మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు పబ్బతి కృష్ణ**

**సైఫాబాద్, మార్చి 19 ప్రభాతవార్త:** రాజ్యాంగానికి విరుద్ధంగా, 2011 జనాభా లెక్కలు ఆధారంగా ఏకసభ్య కమిషన్ ద్వారా ప్రభుత్వం చేసిన ఎస్సీ వర్గీకరణ మాలలకు విద్యను శాశ్వతంగా దక్కనీయకుండా ప్రభుత్వం దారుణంగా ద్రోహం చేసిందని మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు పబ్బతి శ్రీకృష్ణ ఆరోపించారు. ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ సమావేశాల్లో మాల లకు జరిగిన అన్యాయాలపై చర్చించి న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. లేనిపక్షంలో వచ్చే గ్రేటర్ హైదరాబాద్, మల్కాజ్‌గిరి, సైబరాబాద్ కార్పోరేషన్ ఎన్నికల్లో 300 స్థానాలకు మాలలును నిలబెట్ట కాంగ్రెస్ పార్టీని ఓడిస్తామని ఆయన హెచ్చరించారు.

సోమవారం ఎన్ఎస్ఎస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో శ్రీకృష్ణ మాట్లాడుతూ రాష్ట్రంలో మాలలు అధిక జనాభా ఉన్నందున వర్గీకరణలో 2వ గ్రూపులో మాలలు చేర్చుతూ 9 శాతం రిజర్వేషన్‌లు కల్పిస్తూ, రోస్టర్ పాయింట్లు 2, 16, 27, 47, 52, 66, 72, 87, 97లను వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశం లో నాయకులు వినయ్‌కుమార్, అరుణ్‌కుమార్, రాజేష్ పాల్గొన్నారు.




ఎస్‌హెచ్‌ఓ వెంకటేశ్వర్లను సన్మానిస్తున్న చైర్మన్ పత్యనాయక్

## పోలీస్ అధికారికి సన్మానం

**తలకొండపల్లి, మార్చి 19, ప్రభాతవార్త;** ఆమనగల్లు పోలీస్‌స్టేషన్‌కు ఎస్‌హెచ్‌ఓగా విచ్చేసిన ఎస్.వెంకటేశ్వర్లును గురువారం ఆమనగల్లు మున్సిపాలిటీ చైర్మన్ నేనావత్‌పత్యనాయక్ మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. అధికార కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి ఎస్‌హెచ్‌ఓ కార్యాలయంలో పోలీస్ అధికారిని కలుసుకుని శాలువాతో సత్కరించారు. కొద్ది రోజుల క్రితం వెంకటేశ్వర్లు ఆమనగల్లు పోలీస్‌స్టేషన్‌కు ఎస్‌హెచ్‌ఓగా బదిలీపై షాద్‌నగర్ నుండి వచ్చారు. ఈమేరకు చైర్మన్ పత్యనాయక్ కలుసుకుని శాలువాతో సత్కరించారు. శాంతిభద్రతల విషయంలో అన్ని వర్గాల ప్రజలు స్వచ్ఛంధంగా పోలీస్‌శాఖకు సహకరించాలని అధికారి వెంకటేశ్వర్లు కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మండల పార్టీ అధ్యక్షుడు తెల్లగమల్ల జగన్, పట్టణ అధ్యక్షుడు వస్పుల మానయ్య, కృష్ణానాయక్, ఖాదర్‌ఖాద్రి, అవ్వారి శివలింగం, కాలె మల్లయ్య, కండె సాయి, మహేశ్, రవి, గుండ్రాతి కుమార్‌గౌడ్, చందునాయక్, నాజర్, కృష్ణయాదవ్ తదితరులు ఉన్నారు.

## శ్రీరామ నవమి ర్యాలీ విజయవంతం చేయాలి

**- సంకల్ప దీక్షలో దండు శ్రీనివాస్ గౌడ్ పిలుపు..**

**మాడ్గుల , మార్చి 19, ప్రభాతవార్త;** శ్రీరామ నవమి సందర్భంగా నిర్వహించనున్న రామదండు ర్యాలీ విజయవంతం కావాలని కోరుతూ గురువారం సంకల్ప దీక్ష కార్యక్రమం భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి శ్రీరామ దండు రాష్ట్ర అధ్యక్షుడు దండు శ్రీనివాస్ గౌడ్ నాయకత్వం వహించారు.ఈ సందర్భంగా దండు శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ, శ్రీరాముడు ధర్మానికి ప్రతీక. మన సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత. ఈ నేపథ్యంలో నిర్వహిస్తున్న రామదండు ర్యాలీ కేవలం ఒక కార్యక్రమం మాత్రమే కాదు, ఇది మన భక్తి, ఐక్యతకు ప్రతీక. ప్రతి గ్రామం నుంచి భక్తులు స్వచ్ఛందంగా పాల్గొని ఈ ర్యాలీని ఘనవిజయవంతం చేయాలి" అని అన్నారు.నాగర్ కర్నూల్ జిల్లా చారగొండ మండలం సిరసనగండ్ల సీతారామచంద్ర స్వామి ఆలయం వరకు నిర్వహిస్తున్న ఈ ర్యాలీ ఆర్కపల్లి గ్రామం నుండి ప్రారంభమై బ్రాహ్మణపల్లి,ఇర్విన్,ఆగ్రహం తండా మీదుగా శిరసనగండ్ల గుట్టపైకి సాగుతుంది. ఈ మార్గమంతా భక్తి వాతావరణం



సంకల్ప దీక్ష తీసుకుంటున్న రాష్ట్ర అధ్యక్షులు దండుశ్రీనివాస్‌గౌడ్

నెలకొల్పుతూ,శ్రీరాముని నామస్మరణతో ముందుకు సాగుతాం. యువత పెద్దఎత్తున పాల్గొని ర్యాలీకి ప్రత్యేక ఆకర్షణగా నిలవాలి అని పిలుపునిచ్చారు.అదేవిధంగా ఆయన మాట్లాడుతూ,ఈ సంకల్ప దీక్షను తొమ్మిది రోజులపాటు నిర్వహిస్తాము. నవమి రోజు శ్రీరాముడి చింత విరమిస్తూ, భక్తి శ్రద్ధల మధ్య ర్యాలీని ఘనంగా నిర్వహిస్తాము. ఈ దీక్ష ద్వారా ప్రతి ఒక్కరిలో భక్తి భావన మరింత పెంపొందుతుంది అని తెలిపారు.ర్యాలీ శాంతియుతంగా, క్రమశిక్షణతో జరగాలి. ప్రతి ఒక్కరూ సహకరించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి.శ్రీరాముని ఆశీస్సులతో ఈ ర్యాలీ విజయవంతమవుతుందని నాకు నమ్మకం ఉంది అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కల్లు తిరుపతి రెడ్డి, ఎ పి జంగయ్య,సిర్స వాడ శ్రీనివాస్ ప్రజాపతి,జగన్మోహన్ గుప్తా,ఏర్పుల బిక్కయ్య,ఐశ్వరరాచారి, కులుకులపల్లి శివ, మునుకుంట్ల నవీన్, దండు వంశీ, దండు కార్తీక్, రాకేష్, ఎస్పై బిక్కయ్య తదితరులు పాల్గొన్నారు. పలువురు భక్తులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.సంకల్ప దీక్ష కార్యక్రమం భక్తి వాతావరణంలో సాగి,రాబోయే శ్రీరామ నవమి ర్యాలీకి ఉత్సాహాన్ని నింపింది.

## ప్రశాంత వాతావరణంలో పండగలు జరుపుకోవాలి

**-ఎస్‌హెచ్‌ఓ వెంకటేశ్వర్లు**

**ఆమనగల్లు, మార్చి 19, ప్రభాతవార్త:** ప్రజలు కుటుంబసభ్యుల మధ్య ప్రశాంత వాతావరణంలో పవిత్రమైన పండగలను ఆనందోత్సవాలతో జరుపుకోవాలని ఆమనగల్లు పోలీస్‌స్టేషన్ ఎస్‌హెచ్‌ఓ ఎస్. వెంకటేశ్వర్లు అన్నారు. శాంతిభద్రతలకు

సమావేశంలో మాట్లాడుతున్న ఎస్‌హెచ్‌ఓ వెంకటేశ్వర్లు



భంగం వాటిల్లకుండా అందరూ సోదరభావంతో మెలగాలని ఆయన సూచించారు. ఉగాది, రంజాన్ పండుగల నేపథ్యంలో గురువారం ఆమనగల్లు పట్టణంలోని పోలీస్‌స్టేషన్ ఆవరణలో పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో శాంతి సమావేశం నిర్వ హించారు. మున్సి పాలిటీ చైర్మన్ నేనావత్ పత్యనాయక్ తోపాటు పలు రాజకీయ పార్టీల నాయకులు, కార్య కర్తలు, యువజన సంఘా లు, మతపెద్దలు తదితరులు హాజరైనారు. ఈసంధర్భంగా ఎస్‌హెచ్‌ఓ వెంకటేశ్వర్లు పలు సలహాలు, సూచనలు అందజేశారు. కులమతాలకతీతంగా ప్రజలు శాంతి భద్రతల పరిరక్షణకు సహకరించాలని కోరారు. పండగల సంబురాలను అందరి మెచ్చే విధంగా ఇతరులకు ఇబ్బందులు సృష్టించకుండా జరుపుకోవాలని సూచించారు. అనంతరం చైర్మన్ పత్యనాయక్ మాట్లాడి పండగల విశిష్టతలను కొనియాడారు. ప్రజలందరూ ఐక్యమత్యంతో ఉండాలని కోరారు. కార్యక్రమంలో అధికారులు రాంరెడ్డి, తెల్గమల్ల జగన్, వస్పుల మానయ్య, కృష్ణానాయక్, ఖాదర్‌ఖాద్రి, అలీమ్, అవ్వారి శివలింగం, కాలె మల్లయ్య, కండె సాయి, మహేశ్, రవి, గుండ్రాతి కుమార్‌గౌడ్, చందునాయక్, నాజర్, కృష్ణయాదవ్, తాళ్ళ రవి, గుద్దేటి శివ, తదితరులు ఉన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో పెద్ద ఎత్తున నేతల చేరికలు



కాంగ్రెస్ పార్టీలో చేరుతున్న వెంకన్నగూడ సర్పంచ్ అశోక్

**షాద్‌నగర్, మార్చి 19, ప్రభాతవార్త :** షాద్ నగర్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ కు మరో ఊహించని షాక్ తగిలింది.. నందిగామ మండలం వెంకమ్మగూడ గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్ సహా పెద్ద ఎత్తున నేతలు, కార్య కర్తలు గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కండువా కప్పి వారిని పార్టీలోకి ఆహ్వానించారు. గ్రామ సర్పంచ్ గార్లపల్లి అశోక్, ఉప సర్పంచ్ వడ్డే యాదయ్య, వార్డు సభ్యులు సునీత రాజు, స్వప్న విజయ్, సుశీల రవి, వేణప్ప, మాల నర్సింలు, వడ్డే శీను, వేణుగోపాల్, మాజీ కోఆప్షన్ సభ్యులు వడ్డే నారాయణ, ఉండాల రాజయ్య, శివ, గణేష్ ,రాజు, ఆనంద్, కిష్టయ్య, శివయ్య, సురేష్, వరుణ్, మల్లేష్, చేగూరు కార్తీక్, ప్రవీణ్, నర్సింలు ,తేజ, వెంకటేష్, జంగయ్య ,నర్సింలు తదితరులు పార్టీలో చేరారు. వారందరినీ స్వయంగా పార్టీలో చేర్చుకున్న ఎమ్మెల్యే అభినందనలు తెలిపారు.

**అందరికీ ప్రాధాన్యం : ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**

కాంగ్రెస్ పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికి ప్రాధాన్యత ఉంటుందని, అదేవిధంగా భవిష్యత్తు కూడా ఉంటుందని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. నాయకులను పార్టీలో చేర్చుకున్న అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పథకాలు, గ్రామీణ ప్రాంతాల్లో జరుగుతున్న అభివృద్ధిని చూసి సర్పంచులతోపాటు గ్రామస్తులందరూ పార్టీ పట్ల ఆకర్షితులవుతున్నారని వెల్లడించారు. భవిష్యత్తులో రాష్ట్రాన్ని మాత్రమే కాకుండా, దేశాన్ని కూడా కాంగ్రెస్ పార్టీ ఏలుతుందని, రాహుల్ గాంధీ ప్రధానిగా పాలించ నున్నారని వెల్లడించారు. సర్పంచ్ గార్లపల్లి అశోక్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ గతంలో ఏ పార్టీ చేయనని అభివృద్ధి కార్యక్రమాలు నియోజకవర్గంలో చేస్తుందని, అందుకే తమ గ్రామాన్ని అభివృద్ధి చేసుకోవడమే లక్ష యంగా కాంగ్రెస్ పార్టీలో చేరాలని వెల్లడించారు. భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి పనిచేస్తామని ఆయన వివరించారు.

**గ్రామ అభివృద్ధి కోసమే పార్టీలో చేరా : చందు నాయక్**

**షాద్‌నగర్, మార్చి 19, ప్రభాతవార్త :** బరాబర్ షాద్ నగర్ నియోజకవర్గంలో మళ్లీ కాంగ్రెస్ పార్టీ అధికారానికి బాగా వేస్తుంది తిరిగి అసెంబ్లీ స్థానాన్ని సాధించు కుంటుంది. ఇందులో ఎలాంటి సంశయం లేదు అని స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ గట్టి విశ్వాసాన్ని ప్రదర్శించారు. గురువారం ఉగాది పండుగ రోజున తన చిరకాల ప్రత్యర్థి టిఆర్ఎస్ పార్టీకి గట్టి షాక్ ఇచ్చారు. ఫరూక్ నగర్ మండల పార్టీ అధ్యక్షుడు చల్లా శ్రీకాంత్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గంద్రాతి బాలరాజ్ గౌడ్ ఆధ్వర్యంలో ఉప్పరిగడ్డ గ్రామపంచాయతీ సర్పంచ్ వి చందు నాయక్, ఉప సర్పంచ్ శ్రీలత తిరుపతయ్యలు తమ వార్డు సభ్యులతో కలిసి పెద్ద ఎత్తున స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నారు. వారిని ఎమ్మెల్యే శంకర్ పార్టీ కండువాలు మెడలో వేసి సంతోషంగా పార్టీలోకి ఆహ్వానించారు. సర్పంచ్ చందు నాయక్ ఉపసర్పంచ్ శ్రీలత తిరుపతయ్య లతోపాటు వార్డు సభ్యులు తులసీరామ్ కమల కోటేశ్వరి జ్యోతి రాజేష్ అరుణ్ నిర్మల్ గ్రామ పెద్దలు యాదయ్య శీను బొజియ చందు సత్తార్ తిరుపతయ్య సీనయ్య శాంతి కుమార్ రమేష్ మల్లయ్య వెంకటేష్ పాండు శ్రీను లాలు తదితర పెద్దలు కాంగ్రెస్ పార్టీలో ఎమ్మెల్యే సమక్షంలో చేరారు. బరాబర్ మళ్లీ వస్తాం.. ఎమ్మెల్యేబరాబర్ మళ్లీ అధికారాన్ని మేమే చేపడతాం 2034 దాకా కాంగ్రెస్ పార్టీ ఇదే అధికారం అని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారని ఆ మాటను తాము కూడా విశ్వసిస్తున్నామని అందుకే పార్టీని మరింత బలోపేతం చేయబోతున్నామని ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ స్పష్టం చేశారు. ఉప్పరిగడ్డ గ్రామపంచాయతీ సర్పంచ్ చందు నాయక్ ఆధ్వర్యంలో పాలకవర్గం అదేవిధంగా గ్రామ పెద్దలు అందరూ పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. చందు నాయక్ తనకు ఆత్మీయ మిత్రుడని గతంలో కలిసి పనిచేశామని తెలిపారు. చందు నాయక్ తిరిగి కాంగ్రెస్ పార్టీని బలపరచడానికి సొంతగూటికి చేరుకోవడం ఎంతో విశ్వాసాన్ని పెంచిందని అన్నారు. చందు నాయక్ అవతలి పార్టీలో ఉన్నప్పటికీ తనతో మాత్రం ఎప్పుడు స్నేహంగా ఉండేవాడని గుర్తు చేశారు. తన గ్రామ అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అండగా నిలబడుతుందని అన్నారు. పార్టీని నమ్మి వచ్చినందుకు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.



కాంగ్రెస్ పార్టీలో చేరిన రంగాపూర్ సర్పంచ్ గోవు అంజమ్మ, పాలకవర్గం

**బిఆర్ఎస్‌కు రంగాపూర్ సర్పంచ్ గోవు అంజమ్మ రాజీనామా..**

శ్రీ పరాభవ నామ ఉగాది పర్వదినాన భారత రాష్ట్ర సమితి పార్టీకి షాద్ నగర్ నియోజకవర్గంలో భారీ షాక్ ఎదురైంది. స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కాంగ్రెస్ పార్టీ జట్టులో చేరేందుకు ఓ గ్రామ సర్పంచ్ ఉప సర్పంచ్ తదితర ముఖ్యులు ఉగాది వేల ముహూర్తం ఫిక్స్ చేసి కాసేపటి క్రితం పార్టీలో కలిశారు. నియోజకవర్గ పరిధిలోని నందిగామ మండలం రంగాపూర్ గ్రామానికి చెందిన టిఆర్ఎస్ ప్రస్తుత సర్పంచ్ గోవుల అంజమ్మ, ఉప సర్పంచ్ జింకల బసవయ్యల ఆధ్వర్యంలో పలువురు వార్డు సభ్యులు ముఖ్యులు కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. గురువారం ఉగాది వేల స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ స్వగృహంలో మర్యాదపూర్వకంగా ఆయనను కలుసుకొని పార్టీలో చేరారు. సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డు సభ్యులు తదితరులను నందిగామ మండల పార్టీ అధ్యక్షుడు జంగా నరసింహ యాదవ్, మాజీ ఎంపీపీ ముఖ్య నాయకులు శివశంకర్ గౌడ్ నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారిని కాంగ్రెస్ పార్టీ కండువాలతో సన్మానించి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. సర్పంచ్ గోవు అంజమ్మ పెద్దవారు కావడంతో ఎమ్మెల్యే ఆమె ఆశీస్సులు పొందడం విశేషం. పార్టీలో కాంగ్రెస్ పార్టీలోకి వార్డు సభ్యులు జింకల రామచంద్రి శ్రీనివాస్ రామసనీ చందు, కావలి అంజయ్య, శ్రీరాములు గోవు రవికుమార్ గోవు సుధాకర్ మరొకరు పార్టీలో చేరారు. వీరిని ఉద్దేశించి ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ బిఆర్ఎస్ పని అయిపోయిందని ఇంకా పార్టీని నమ్ముకుంటే చెదలు పట్టడం ఖాయమని ముందస్తుగా వాస్తవాలను గ్రహించి కాంగ్రెస్ పార్టీలోకి చేరిన వారందరికీ ఆయన ధన్యవాదాలు తెలిపారు ఆయా గ్రామాల అభివృద్ధి బాధ్యత నాదేనని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ బిపి శివశంకర్ గౌడ్, మాజీ ఎంపీటీసీ చంద్రపాల్ రెడ్డి, మాణిక్యం, కుమార్, తదితర ముఖ్య నాయకులు కార్యకర్తలు హాజరయ్యారు.

## అమ్మ దర్శనానికి తరలి వచ్చిన భక్తులు

**బేగంపేట, మార్చి 19 ప్రభాతవార్త :**

సికింద్రాబాద్ శ్రీఉజ్జయినీ మహ ాకాళీ అమ్మ వారి దేవాలయానికి ఉగాది పర్వదినం రోజున భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి అమ్మవారిని దర్శించు కుని పూజలు నిర్వహించారు.శ్రీ పరాభవ నామ సంవత్సరం అమ్మ వారు తమ కుటుంబాల్లో నూతన వెలుగులు నింపాలని భక్తులు అమ్మ వారిని వేడుకున్నారు.ఈ సందర్భంగా ఆలయంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఈ ఓ గుత్తా మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో పటిష్టమైన ఏర్పాట్లు చేసారు.ఉదయం నుంచి సాయంత్రం వరకు అమ్మ వారి ఆలయానికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చి అమ్మ వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో దర్శనం చేసుకున్న భక్తులకు తీర్థ ప్రసాదాలతో పాటు ఉగాది పచ్చడి పంపిణీ చేసారు. ఉగాది రోజున అమ్మ వారి ఆలయం భక్తులతో కిట కిట లాడింది.అమ్మవారి ఆలయంతో పాటు అద్దాల మండపాన్ని వివిధ రకాలైన పూలతో సుందరంగా అలంకరించారు.

**రూ. 5 కోట్లు ఇస్తామని..**

## రూ. 15 లక్షలు కాజేశారు

**జూబ్లీహిల్స్, మార్చి 19, ప్రభాతవార్త**

రూ. 5 కోట్ల ఆర్థిక సాయం అందిస్తామని నమ్మించి రూ. 15 లక్షలు కాజేసిన సంఘటన జూబ్లీహిల్స్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసు కొంది. ఉత్తరప్రదేశ్‌కు చెందిన మొహమ్మద్ ఆసిఫ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు జూబ్లీహిల్స్ పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసుల కథనం ప్రకారం.. సూరజ్ తివారి అనే వ్యక్తి ఆసిఫ్‌ను సంప్రదించి అతని సంస్థకు ఆర్థిక సహాయం అందిస్తామని నమ్మబలికాడు. ఈ క్రమంలో ఆయన ప్రతినిధులు ముంబైకి వెళ్లగా, అక్కడ నిందితులు మరి కొందరితో కలిసి హైదరాబాద్‌కు రావాలని సూచించారు. తర్వాత హైదరాబాద్‌లో సమావేశమైన నిందితులు రూ. 5 కోట్ల సహాయం అందిస్తామని చెప్పి ముందుగా రూ. 15 లక్షలు డొనేషన్‌గా ఇవ్వాలని కోరారు. వారి మాటలను నమ్మిన ఆసిఫ్, ముకేష్ ట్రేడర్స్ పేరిట ఉన్న బ్యాంక్ ఖాతాకు ఆర్టీజీఎస్ ద్వారా రూ. 15 లక్షలు బదిలీ చేశాడు. డబ్బులు తీసుకున్న తర్వాత నిందితులు రూ. 5 కోట్లు ఇవ్వకుండా కాలయాపన చేశారు. దీంతో తమను మోసగిస్తున్నారని గ్రహించి జూబ్లీ హిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు జూబ్లీహిల్స్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.


ఇఫ్తార్ కిట్టును అందజేస్తున్న బిఆర్ఎస్ నేత

## ఇఫ్తార్ కిట్లు అందజేత

**కోట్‌పల్లి, మార్చి 19, ప్రభాతవార్తన:** వికారాబాద్ జిల్లా కోట్‌పల్లి మండలంలోని అన్ని గ్రామాలకు చెందిన మైనార్టీ సోదరులకు సోదరీమణులకు ఇఫ్తార్ కిట్టు ఉచితంగా కరీంపూర్ సమీపంలో ఉన్న మైటీ కన్వెన్షన్ హాల్లో పేద మైనార్టీలకు 250, కిట్లు రియల్ ఎస్టేట్ వ్యాపారవేత పెద్దకాపు నాయుడు బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కరీంపూర్ మాజీ సర్పంచ్ సుందరి అనిల్ మరియు మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్ ఆధ్వర్యంలో కిట్ల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కరీంపూర్ గ్రామ సర్పంచ్ సాధాత్ పటేల్ జిన్నారం సర్పంచ్ హుస్సేన్ ఎన్కెపల్లి సర్పంచ్ రవికుమార్ ఉప సర్పంచ్ మైబూబ్. అనిల్, నర్సింలు, యేసు, యూత్ అధ్యక్షులు కొండల్ రెడ్డి. బిసి సెల్ అధ్యక్షులు గొడ్డలి మల్లయ్య, మైనార్టీ అధ్యక్షులు హాజీ మస్తాన్, యువ నాయకులు అరుణ్. శ్రీనివాస్, గ్రామ కమిటీ అధ్యక్షులు యాకుబ్ మైనోదిన్, నాయకులు వెంకటేష్, అబ్బు సిద్ధిక్,రషీద్. ఫయాజోద్దిన్, సుందరి బందయ్య, షేరాల్లీ గ్రామ పెద్దలు మహిళలు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## 111 కిలోల బెల్లం వితరణ

**నందిగామ, మార్చి 19 , ప్రభాతవార్త :** నందిగామ మండలం రంగాపూర్ గ్రామానికి చెందిన తోట పద్మయ్య పరాభవ సంవత్సర ఉగాదిని పురస్కరించుకొని షడ్రుచులలో ఉపయోగించే బెల్లంను నిరుపేదలకు 111 కిలోలు వితరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఆయన కొత్త సంవత్సరాది ఉగాది రోజున బెల్లం ను వితరణ చేస్తున్నట్లు తెలిపారు. నిరుపేదల ఇంట్లో ఆనంద వెలుగులు చూస్తున్న పద్మయ్య సేవల పట్ల తాటి గడ్డ తండా రెండవ వార్డ్ మెంబర్ జటావత్ మాధవి లక్ష్మణ్ నాయక్ లు, గ్రామస్తులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.


రంగాపూర్‌లో బెల్లం పంపిణీ చేస్తున్న పద్మయ్య.

## కుక్కల దాడి నుంచి జింకను రక్షించి..

**పూడూరు, మార్చి 19, ప్రభాతవార్త :** కుక్కలదాడి నుండి జింకను కాపాడి అటవీశాఖ అధికారులకు అప్పగించిన సంఘటన గురువారం పూడూరు మండలం పరిధిలోని అంగడి చిట్టంపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం.. అటవీ ప్రాంతంలో నివసించే జింక గ్రామంలోకి పరిగెడుతూ రాగా గ్రామానికి చెందిన ఊరకుక్కలు జింకపై దాడికి యత్నించాయి. గమనించిన స్థానికులు జింకను సురక్షితంగా కాపాడారు. స్థానికుల చొరవకు సర్పంచ్ యాదవరెడ్డి అభినందించి, జింకు అటవీశాఖ అధికారులకు అప్పగించారు.


చిట్టంపల్లిలో ఫారెస్ట్ అధికారులకు జింకను అప్పగిస్తున్న సర్పంచ్ యాదవరెడ్డి తదితరులు

## పాడిరైతులకు పాల క్యాన్‌ల అందజేత

**కొడంగల్,మార్చి 19,ప్రభాతవార్త:** కొడంగల్ పట్టణంలోని మస్కతీ పాల కేంద్రంలో పాడిరైతులకు పాల క్యాన్‌లను అందజేశారు. పట్టణానికి చెందిన దివంగత దుబ్బాస్ నారాయణ జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు గురువారం పట్టణంలోని పాలకేంద్రంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. పాలకేంద్రం నిర్వహకులు దుబ్బాస్ విద్యావతి అద్వర్యంలో మున్సిపల్ చైర్మేన్ నందారం ప్రశాంత్ చేతుల మీదుగా 100 మంది పాడి రైతులకు పాలక్యాన్‌లను అందించారు.

ఈ కార్యక్రమంలో పాల కేంద్రం నిర్వహకులు దుబ్బాస్ విద్యావతి, దుబ్బాస్ సంతోష్‌కుమార్, శివ కుమార్, సంజీవ్‌కుమార్ ,రవి కుమార్, శశికుమార్ తదితరులు పాల్గొన్నారు.


పాలక్యాన్లను అందిస్తున్న మున్సిపల్ చైర్మేన్ నందారం ప్రశాంత్

# క్రీడలతోనే శారీరక, మానసిక ఉల్లాసం

**మేడ్చల్, మార్చి 19, ప్రభాతవార్త :** గుండ్లపోచంపల్లి డివిజన్ పరిధి గౌడవెల్లి గ్రామ శివారులోని సాకేత్ ప్రణామమ్ అపార్ట్‌మెంట్‌లో ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా క్లబ్ హౌస్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన క్యారమ్ బోర్డును ఎమ్మెల్లార్ విద్యా సంస్థల చైర్మన్ మర్రి లక్ష్మణ్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అపార్ట్‌మెంట్ నివాసితులు నిత్యం ఆటపాటల్లో పాల్గొని ద్వారా శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసాన్ని పెంపొందించుకోవాలని కోరారు. ముఖ్యంగా సీనియర్ సిటిజన్ల కోసం ప్రత్యేకంగా సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించాలని సూచించారు.

ఈ వేడుకల్లో భాగంగా అంతకుముందు భక్తిశ్రద్ధలతో పంచాంగ శ్రవణం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సాకేత్ ప్రణామమ్ చైర్మన్ రామ్మోహనరావు, కార్యదర్శి వల్లభేంద్రరెడ్డి, డైరెక్టర్లు ప్రసాదరావు, నిరంజనరావు, అపార్ట్‌మెంట్ నివాసితులు పాల్గొన్నారు.


క్యారంబోర్డును ప్రారంభిస్తున్న ఎమ్మెల్లార్ విద్యా సంస్థల చైర్మన్ మర్రి లక్ష్మణ్‌రెడ్డి

# ఆరు సంక్షేమ పథకాల అమలు దిశగా ముందుకు



రంజాన్ పండుగను పురస్కరించుకొని ఎస్ఐ భరత్‌భూషణ్ ను సన్మానించిన సర్పంచ్ కరణం కీర్తి రామకృష్ణ.

**మోమిన్‌పేట్, మార్చి 19, ప్రభాతవార్త:** గ్రామపంచాయతి ఎన్నికలలో హామి ఇచ్చిన విదంగా 6, సంక్షేమ పథకాల అమలు కోసం అహర్నిషలు కృషి చేస్తున్నట్లు అందులో భాగంగానే రంజాన్ సంధర్భంగా మహిళలకు చీరెలు, యువతులకు దుస్తులు అందజేయడం జరిగిందని తెలంగాణ రాష్ట్ర సర్పంచుల సంఘం ప్రధాన కార్యదర్శి, మోమిన్‌పేట మండలం కోల్కుంద గ్రామ సర్పంచ్ కీర్తి రామకృష్ణ తెలిపారు. రంజాన్ సంధర్భంగా గ్రామంలో నిర్వహించిన ఇఫ్తార్ విందుకు ఇటీవల నూతనంగా మోమిన్‌పేట్ ఠాణా ఎస్ఐగా వచ్చిన భరత్ భూషన్ ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడుతూ శాంతియుత సమాజం కోసం ప్రజా ప్రతినిధులు, ప్రజలు అధికారులకు సహకరించాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. శాంతియుత సమాజం ద్వారానే వేగవంతమైన అభివృద్ధి సాధ్యం అవుతుందని అన్నారు. మిగితా గ్రామాలకు భిన్నంగా మహిళలకు చీరెలు, యువతులకు దుస్తులను పంపిణీ చేయడాన్ని ఆయన అభినందించారు. ప్రజలతో మమేకమై సమపరిష్కారం కోసం ముందుంటున్న సర్పంచ్ కీర్తి రామకృష్ణ నేతృత్వంలో ఉప సర్పంచ్ మహెందర్ రెడ్డి, వార్డు సభ్యులు శేఖర్, బిచ్చప్ప, ఖాశీం, రాజమణి, వినోద, స్వరూప, గ్రామ పెద్దలు, కరణం భుజంగం, సంగమేశ్వర్, బ్రహ్మానందరెడ్డి, అబ్దుల్, గొల్ల శ్రీనివాస్, గఫార్, రషీద్, జాహంగీర్, మహమూద్ తదితరులు పాల్గొన్నారు.

## సొంత నిధులతో రంజాన్ తోఫాలు

**మతభేదాలు లేకుండా కలిసి పండుగలు జరుపుకుందాం**

**– హేమ దేవేందర్ ముదిరాజ్**

**కొత్తూరు, మార్చ్19, ప్రభాతవార్త;**

ఉగాది పండుగను పురస్కరించుకుని స్థానిక కౌన్సిలర్ వీరమోని హేమ దేవేందర్ ముదిరాజ్ ముదిరాజ్ ముస్లిం సోదరులకు రంజాన్ తోఫాలు అందజేశారు. గురువారం తెలుగు నూతన సంవత్సరం ఉగాది సందర్భంగా ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేసిన ఆయన, రంజాన్ పండుగను పురస్కరించుకుని మైనార్టీ కుటుంబాలకు తన సొంత నిధులతో అవసరమైన సరుకులతో పాటు చీరలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షుడు జే సుదర్శన్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా దేవేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ, ఉగాది మరియు రంజాన్ పండుగలు సమాజంలో సౌభ్రాతృత్వం, ఐక్యతకు ప్రతీకలని అన్నారు. ప్రతి ఒక్కరూ మతభేదాలు లేకుండా పరస్పరం గౌరవించుకోవాలని, పండుగల ఆనందాన్ని కలిసి పంచుకోవాలని పిలుపునిచ్చారు. ప్రతి సంవత్సరం మైనార్టీలకు రంజాన్ తోఫా అందజేయడం జరుగుతుంది అందులో భాగాన్ని ఈ సంవత్సరం కూడా ముస్లిం సోదరీమణులకు రంజాన్ తోఫా అందజేయడం జరిగిందని తెలిపారు. అలాగే పేద మరియు అవసరమైన కుటుంబాలకు సహాయం చేయడం తన బాధ్యతగా భావిస్తున్నానని, భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్తూరు మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు బండారి భరత్ గౌడ్, మల్లాపూర్ వార్డ్ మెంబర్ రాజేష్, సాయి తేజశ్వర్, మంగలి శ్రీను, బాలు, రఘు, సాయి, స్థానిక నాయకులు, ముస్లిం సోదరులు మరియు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.


సింగాయిపల్లిలో రంజాన్ తోఫా దుస్తుల కిట్ల పంపిణీ ..మేడ్చల్ జిల్లా ఆర్టీఏ మెంబర్ బి.జైపాల్‌రెడ్డి

**సింగాయిపల్లి గ్రామంలో**

**శామీర్‌పేట, మార్చి 19, ప్రభాతవార్త :** సింగాయిపల్లి గ్రామంలో ముస్లీం సోదర,సోదరీమణులకు రంజాన్ పండుగ సందర్భంగా ప్రభుత్వం అందజేసిన తోఫా దుస్తుల కిట్లను మేడ్చల్ జిల్లా ఆర్టీఏ మెంబర్ బి.జైపాల్‌రెడ్డి పంపిణీ చేశాఉ. గురువారం శామీర్‌పేట మండలంలోని సింగాయిపల్లి గ్రామంలో ప్రభుత్వం అందజేసిన రంజాన్ తోఫా దుస్తుల కిట్లను ఆయన విచ్చేసి ముస్లీం సోదర,సోదరీమణులకు పంపిణీ చేశారు. రంజాన్ పవిత్ర మాసాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం తోఫా దుస్తుల కిట్లను అందజేసిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు ఇందిరమ్మ కమిటీ సభ్యులు పారనంది బాల్‌రాజ్, మమ్మద్ జాఫర్, కమటం యాదగిరి, రాజబోయిన శ్రీనివాస్‌యాదవ్, వజ్జల శశాంత్(బన్నీ)లు,పలువురు ముస్లీం సోదరులు పాల్గొన్నారు.


రంజాన్ తోఫా దుస్తుల కిట్లను పంపిణీ చేసిన మేడ్చల్ జిల్లా ఆర్టీఏ మెంబర్ బి.జైపాల్‌రెడ్డి,పాల్గొన్న నాయకుల దృశ్యం




## ఉగాది రోజున బిఆర్ఎస్‌కు భారీ షాక్

### కాంగ్రెస్‌లోకి చేరికలు

**కొత్తూరు, మార్చి 19, ప్రభాతవార్త:** శ్రీ పరాభవ నామ సంవత్సరం ఉగాది పర్వదినం సందర్భంగా బిఆర్ఎస్ పార్టీకి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. కొత్తూరు మండలం గూడూరు గ్రామానికి చెందిన పిఎసిఎస్ వైస్ చైర్మన్ మున్నూరు పద్మారావుతో పాటు మున్నూరు మహేందర్, రాకేష్, మహిపాల్, సందీప్, రవిచందర్ తదితరులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. గురువారం స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ స్వగృహంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలుసుకుని కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ కొత్త సభ్యులకు పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. అనంతరం ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ, ప్రజా ప్రతినిధులు అభివృద్ధి దిశగా పనిచేయాలని, రాజకీయాలకు అతీతంగా ప్రజల మేలు కోసం కృషి చేసే వారికి మద్దతుగా నిలవాలని పిలుపునిచ్చారు. ఉగాది పర్వదినం రోజున పెద్ద ఎత్తున బిఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరడం ఆనందదాయకమని పేర్కొన్నారు. పార్టీలో చేరిన వారందరికీ ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు మరియు ప్రజలు పాల్గొన్నారు.

## యువత స్వయం ఉపాధిని సద్వినియోగం చేసుకోవాలి

**–చేవెళ్ల మున్సిపల్ 18 వార్డు కౌన్సిలర్ మంగళి కళ్యాణీ**


చేవెళ్ల మండల కేంద్రంలో రవిరాజా హెయిర్ సెలూన్‌ని ప్రారంబించిన చేవెళ్ల మున్సిపల్ 18 వార్డు కౌన్సిలర్ మంగళి కళ్యాణీ

**చేవెళ్ల, మార్చి 19, ప్రభాతవార్త:** ప్రభుత్వ ఉద్యోగాలపై యువత అదారపడకుండా స్వయం ఉపాధితో జీవనం సాగించాలని చేవెళ్ల మున్సిపల్ 18 వార్డు కౌన్సిలర్ మంగళి కళ్యాణి అన్నారు. గురువారం చేవెళ్ల మండల కేంద్రం లోని మంగళి రరి ఏర్పాటు చేసిన రవిరాజా హెయిర్ సెలూన్‌ని చేవెళ్ల మున్సిపల్ 18 వార్డు కౌన్సిలర్ మంగళి కళ్యాణీ ప్రారంబించారు. ఈ సందర్భంగా చేవెళ్ల మున్సిపల్ 18 వార్డు కౌన్సిలర్ మంగళి కళ్యాణీ మాట్లాడుతూ యువత స్వయం ఉపాధితో లబ్ధిపోవాలన్నారు. చదువుకున్న యువత ప్రభుత్వంపై అధారపడకుండా ఏదైన రంగంలో రాణించాలన్నారు. ఉపాధి అవకాశాలు మెరుగ్గాఉన్నాయని, కుల వృత్తులకు అధిక ప్రాదాన్యత నివ్వాలన్నారు. కులవృత్తులను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహిస్తుందన్నారు. యువతకు వివిధ రంగాల్లో స్థిరపడేందుకు నైపుణ్యం కోసం శిక్షణను యిస్తుందన్నారు. యువత మంచి మార్గంలో నడిపి ప్రతి ఒక్కరికి అదర్శంగా నిలువాలన్నారు. ఈ కార్యక్రమంలో గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటి మాజీ డైరెక్టర్ మంగళి యాదగిరి, చేవెళ్ల వైఎస్ ఎంపిపి శివప్రసాద్, సీనియర్ నాయకుడు కుంచం శివకుమార్,మంగళి రవి తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ యాక్షన్ ప్లాన్ రుణాలకు దరఖాస్తు చేసుకోవాలి

**శామీర్‌పేట, మార్చి 19, ప్రభాతవార్త:** ఎస్సీలకు యాక్షన్ 2025-26సంవత్సరానికి రుణాలు మంజూరు పొందటానికి ఎస్సీలు ధరఖాస్తులు చేసుకోవాలని అలియాబాద్ మున్సిపాల్టీ కాంగ్రెస్ పార్టీ ఎస్సీసెల్ అధ్యక్షులు ఊరడి వెంకటేశ కోరారు. ఆయన మాట్లాడుతూ ధరఖాస్తులు చేసుకోవటానికి ఈ నెల 24వ తేదీ వరనఉ అవకాశం ఉందని వెంటనే చేసుకోవాలని సూచించారు. ఎస్సీ నిరుద్యోగ యువతకు మంచి అవకాశం ఉందని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం సిఎం రేవంత్‌రెడ్డి ఎస్సీల అభివృద్ది కోసం స్వయం ఉపాధి కల్పించటానికి రుణాలను మంజూరు చేయటం జరుగుతుందన్నారు. రైతులకు కూడ సోలార్ పరికరాలను కూడ ఇవ్వటం జరుగు తుందన్నారు. లబ్ధి పొందాలనుకునేవారు ఆధార్‌కార్డు, రేషన్‌కార్డు, కుల, ఆదాయ దృవీ కరణ పత్రాలను కలెక్టరేట్‌లో వాటితో పాటు ధరఖాస్తులను ఇవ్వాలని ఊరడి వెంకటేశ సూచించారు. ఎస్సీ యువతీ, యువకులు వంద శాతం సబ్సిడీ ఉన్నందున అవకాశాలను పొందాలని ఆయన సూచించారు.

# భక్తిశ్రద్ధలతో ఉగాది వేడుకలు


రావిర్యాల శ్రీ సోమలింగేశ్వరస్వామి దేవాలయంలో పంచాంగ పటనం చేస్తున్న పూజారులు

**జిల్లెడు చౌదరిగూడ ,కొందుర్గు,మార్చి 19,(ప్రభాతవార్త):** తెలుగు నూతన సంవత్సరాది పరాభవ నమ సంవత్సరం వేడుకలను కొందుర్గు, జిల్లెడు చౌదరిగూడ మండలాల్లో ప్రజలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. నూతన సంవత్సరం సందర్భంగా మండల కేంద్రంలోని లక్ష్మీ మ్మనరసింహస్వామి ఆలయంతో పాటు మండలంలోని ఆయా గ్రామాల్లో గల దేవాలయాలల్లో గురువారం నాడు సుప్రభాత సేవలు, అభిషేకాలు,ప్రత్యేక పూజలు చేశారు. అలాగే మండల కేంద్రంలోని ఉత్తర దశలో గల పెండ్యాల లక్ష్మీ మ్మనరసింహస్వామి గుట్ట గుట్టపై గల దేవాలయము తోపాటు మండలంలోని పలు గ్రామాల్లో గల దేవాలయాల అన్నింటిని పచ్చని తోరణాలతో రంగురంగుల విద్యుత్ దీపాలతో అలంకరించారు. అలాగే మండల పరిధిలోని పలు దేవాలయాలకు ఉదయం నుండి భక్తులు వచ్చి వారు తెచ్చిన నైవేద్యాలను స్వామివారికి సమర్పించి తమ మొక్కుబ మొక్కుబడులను తీర్చుకున్నారు. సాయంత్రం శ్రీ లక్ష్మీ మ్మనరసింహస్వామి దేవాలయం నుండి స్వామివారిని ఊరేగింపుగా గాడి బావి హనుమాన్ దేవాలయం వరకు శోభయాత్ర తీశారు. తిరిగి అక్కడి నుండి ఊరేగింపుగా లక్ష్మీ మ్మనరసింహస్వామి దేవాలయంకు శోభయాత్ర చేరింది. శోభయాత్ర ముందు భక్తులు భజనలు చేస్తూ ఆటలు ఆడుతూ పాటలు పాడుతూ ఉత్సాహంగా వేడుకలు జరుపుకున్నారు. అనంతరం దేవాలయం ఆవరణలో అర్చకులు జంగం రాజేశ్వర స్వామి, జంగం రవి పంతులు పంచాంగ శ్రవణ కార్యక్రమం నిర్వహించారు. ఈ శుభ యాత్రలో దేవాలయ కమిటీ చైర్మన్ చేవెళ్ల కృష్ణయ్య, మాజీ వైస్ ఎంపీపీ రాజేష్ పటేల్, గ్రామ సర్పంచ్ చౌడాపురం ప్రభాకర్, ఉప సర్పంచ్ చిప్ప చంద్రశేఖర్, దేవాలయ కమిటీ సభ్యులు అమర్ లింగం, అనిత అశోక్, శీలం వేణుగోపాల్, నరసింహులు, మాధవరెడ్డి, తోపాటు వివిధ పార్టీల నాయకులు కావలి యాదయ్య, రాములు గౌడ్, ఈసారి సత్యనారాయణ, కొమరబండ శ్రీశైలం, పటేలు వీరన్న, కాడి గళ్ల మహేంద్ర నాథ్, గండేటి వేణుగోపాల్, కావలి శరత్, ఎ. మనయ్య తో పాటు గ్రామస్తులు, మహిళలు, చిన్నారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు .


కొందుర్గు మండల కేంద్రంలో పంచాంగ పటనం కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు

## గ్రామాల్లో పంచాంగ శ్రవణం


శామీర్‌పేటలోని శివాలయంలో ఉగాది పండుగ సందర్భంగా పంచాంగ శ్రవణం కార్యక్రమంలో పాల్గొన్న ఆలయ ప్రధాన పూజారి మురళీధర్‌శర్మ, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, భక్తుల దృశ్యం

**శామీర్‌పేట, మార్చి 19, ప్రభాతవార్త:** శామీర్‌పేట ఉమ్మడి మండలంలోని వివిధ గ్రామాల్లో ఉగాది పండుగను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. గురువారం శామీర్‌పేట మండలం( జిహెచ్‌ఎంసి శామీర్‌పేట డివిజన్-300)లో, అలియాబాద్, మూడుచింతలపల్లి మున్సిపాల్టీల్లోని వివిధ గ్రామాల్లో ఉగాది పండుగ సందర్భంగా ఇళ్ల ద్వారాలకు పచ్చటితోరణాలు కట్టి, ఇళ్లల్లో తీపివంటలు చేసుకుని తినటం, షడ్రుచులతో పచ్చడి చేసి సేవించారు. ఆయా గ్రామాల్లో ఉన్న ఆలయాలకు వెళ్లి ఉగాది పండుగను పురస్కరించుకుని ప్రజలు పూజలు చేశారు. శామీర్‌పేట మండల కేంద్రంలోని శివాలయంలో ఉగాది పండుగను పురస్కరించుకుని పంచాంగ శ్రవణం కార్యక్రమం జరిగింది. శామీర్‌పేటలోని శివాలయంలో ఉగాది పండుగ సందర్భంగా ఆలయ ప్రధాన పూజారి జి.మురళీధర్‌శర్మ శ్రీపరాభవ నామసంవత్సర పంచాంగ శ్రవణ కార్యక్రమం జరిగింది. ఈ ఏడాది శ్రీపరాభవ నామ సంవత్సరంలో జరిగే వాటిని, పంటలు, పాలన, ఆదాయ, వ్యయాల,భవిషత్ పలు అంశాలకు సంబంధించి పంచాంగం శ్రవణం చేశారు. పలువురు పాల్గొని పంచాంగ శ్రవనం తరువాత వారి జాతకాల గురించి అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా వివిధ గ్రామాల్లోని ఆలయాల్లో ఉగాదిని పురస్కరించుకుని పంచాంగ శ్రవణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయా ప్రాంతాల మాజీ ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు, భక్తులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

**ఘట్‌కేసర్‌లో ..**

**ఘట్‌కేసర్, మార్చి 19, ప్రభాతవార్త:** ఎంఎంసి ఘట్‌కేసర్ సర్కిల్ పరిధిలో గురువారం ఉగాది వేడుకలు ఘనంగా జరిగాయి. ప్రజలు తెలుగు నూతన సంవత్సరాన్ని సాంప్రదాయబద్ధంగా జరుపుకున్నారు. ఉగాది సందర్భంగా దేవాలయాలను మామిడి తోరణాలు, పూలతో అలంకరించారు. ఆలయాల్లో మాజీ ప్రజాప్రతినిధులు, ఆలయ కమిటీల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేయగా అర్చకులు పంచాంగ శ్రవణం నిర్వహించి శ్రీపరాభవ నామసంవత్సరం ద్వాదశ రాశి ఫలాలను వివరించారు. భక్తులకు షడ్రుచులతో మిళితం చేసిన ఉగాది పచ్చడిని తయారు చేసి పంచిపెట్టారు. ప్రజలు తమ ఇళ్లను, వ్యాపారులు దుకాణాలను మామిడి తోరణాలు, పూలతో అలంకరించారు. ఘట్‌కేసర్, శివారెడ్డిగూడ, కొండాపూర్, ఎదులాబాద్, మర్రిపల్లిగూడ, ఘణాపూర్, ఎన్ఎఫ్‌సీనగర్, బొక్కోనిగూడ, చందుపట్లగూడ, అవుషాపూర్, అంకుశాపూర్, మాదారం తదితర కాలనీల్లోని ఆలయాల్లో ఉగాది ఉత్సవాలు నిర్వహించారు. ఉగాది ప్రత్యేకతైన తీపి బక్షాలను మహిళలు తయారు చేసి అందరికి అందజేశారు. ఘణాపూర్‌లోని శ్రీసీతారామాంజనేయస్వామి ఆలయంలో వ్యవస్థాపక చైర్మన్-మాజీ సర్పంచ్ వేముల మమత మహేశ్‌గౌడ్ ప్రత్యేక పూజలు చేసి పంచాంగ శ్రవణంలో పాల్గొనగా అర్చకులు దేవనూరి రాజేశ్వర్‌శర్మ ద్వాదశరాశిఫలాలను చదివి వినిపించారు. మాజీ సర్పంచులు నానావత్ రూప్‌సింగ్‌నాయక్, వేముల సంజీవగౌడ్, బద్దం గోపాల్‌రెడ్డి, మాజీ ఉపసర్పంచులు వేముల సత్తయ్యగౌడ్, బోనకుర్తి అర్జున్, వేముల పరమేశ్‌గౌడ్, మాజీ వార్డుసభ్యులు వేముల శంకర్‌గౌడ్, చిలుగూరి భాస్కర్, మండల కృష్ణగౌడ్, నానావత్ సురేశ్‌నాయక్, కాంగ్రెస్ అధ్యక్షులు వేముల రాజుగౌడ్, గౌడ సంఘం మాజీ అధ్యక్షులఉ తాటికొండ మల్లేశగౌడ్, నాయకులు వేముల భాస్కర్‌గౌడ్, వేముల మహేశ్వర్‌గౌడ్, వద్యా రాజునాయక్, వేముల పరమేశగౌడ్, వేముల కేశవనాథంగౌడ్, డొంకెన బాల్‌రాజ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు. మాజీ ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు సోషల్‌మీడియా ద్వారా ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు తెలియజేశారు. అర్చకుల వద్ద పలువురు నూతన సంవత్సర పంచాంగాలను కొనుగోలు చేశారు. ఉగాది సందర్భంగా ఘట్‌కేసర్ పట్టణంలో పండగ సామాగ్రి కొనుగోళ్లతో దుకాణాల్లో రద్దీ నెలకొంది. మట్టి కుండలు, పూలు, పండ్లు, మామిడికాయలు, బెల్లం, కొబ్బరికాయలు తదితర పూజా వస్తువుల విక్రయాలు జరిగాయి.


ఘట్‌కేసర్ ఘణాపూర్‌లోని సీతారామాంజనేయస్వామి ఆలయంలో పంచాంగ శ్రవణం నిర్వహిస్తున్న దృశ్యం

## ఆధ్యాత్మికతతో క్రమశిక్షణ జీవనం

**కుల్కచర్ల, మార్చి 17, ప్రభాతవార్త :** ఆధ్యాత్మికతతోనే మానసిన ప్రశాంతత లభిస్తుందని ఆర్బిఐఎల్ సిఈఒ బుయ్యని శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గురువారం పాంబండ రామలింగేశ్వర స్వామిని దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ..ఆధ్యాత్మిక విధానం క్రమశిక్షణతో, నిజాయితీగా జీవించే అలవాటును నేర్పిస్తుందన్నారు. ప్రతి వ్యక్తి భక్తి ఆ భావాన్ని అలవరుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిఈఓ బాల నర్సయ్య, ఛైర్మన్ కోట్ల మహిపాల్ రెడ్డి, అర్చకులు పాండు శర్మ మాజి ఎంపిటిసి రాంలాల్ నాయక్, పిరంపల్లి సర్పంచ్ గడ్డం వెంకటయ్య, జి. రమేష్, ముజాహిత్‌పూర్ ఆనంద్, శంకర్,నరసంహ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## మైసమ్మకు క్షీరాభిషేకం



**కడ్తాల్, మార్చి 19, ప్రభతవార్త :** కడ్తాల్ మండలం మైసిగండి మైసమ్మ ఆలయంలో గురువారం ఉగాది వేడుకలు ఘనంగా జరిగాయి. వివిధ గ్రామాల నుంచి ప్రజలు అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ ట్రస్ట్ చైర్మన్ లక్ష్మి శిరోలి పంతు నాయక్, ఈఓ స్నేహలత, టీ పీసీసీ సభ్యులు ఆయిళ్ళ శ్రీనివాస్ గౌడ్, సర్పంచ్ ప్రేమ జవహర్ లాల్ నాయక్, మాదారం శ్రీరాములు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## హిందూ సాంప్రదాయం ఉట్టిపడేలా ఉగాది పండుగ

**మోమిన్‌పేట్, మార్చి 19, ప్రభాతవార్త:** మోమిన్‌పేట్ మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాలలో హిందూ సాంప్రదాయం ఉట్టిపడేలా ప్రతి పల్లెలో గురువారం ఉగాది పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ పండుగను పురస్కరించుకొని ప్రతి ఇంట్లో, ఆలయాలలో భక్తిశ్రద్ధలతో శడ్రుచుల పచ్చడిని తయారు చేసి నూతన వస్త్రాలు ధరించి సాయంత్రం ఆయా గ్రామాల హనుమాన్ మందిరాలలో వేద బ్రాహ్మణులచే పంచాంగ శ్రవణం ఆలకించారు. ఈ సంవత్సరం వర్షాలు, పండే పంటలు, పన్నెండు రాశుల వారి వారి ఆదాయ, వ్యయ, రాజ్యపూజ్యము, అవమానం తదితర విషయాల గురించి పండితులు చెప్పే పంచాంగ శ్రవణం ద్వారా తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు, పెద్దలు, యువకులు, ప్రజాప్రతినిధులు, నాయకులు కలుసుకొని ఒకరికొకరు శడ్రుచుల పచ్చడిని సేవించి, తెలుగు పరాభవ నామ సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకున్నారు.


కొత్త సంవత్సర పంచాంగ శ్రవణంలో పాల్గొన్న హిందువులు